ప్రజాశక్తి

శుక్రవారం 14 ఏప్రిల్ 2023 8 పేజీలు

గుంటూరు పల్నాడు

బిజెపి దుర్మార్గాలపై గొంతెత్తుదాం

గుంటూరులో పోస్టర్లను ఆవిష్కరిస్తున్న రామారావు, అజయ్‌కుమార్ తదితరులు

- కేంద్రంలోని బిజెపి ప్రజావ్యతిరేక విధానాలపై నేటి నుండి ప్రచారం
- పోస్టర్లను ఆవిష్కరించిన సిపిఎం, సిపిఐ నాయకులు

ప్రజాశక్తి-గుంటూరు, నరసరావుపేట

కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా అంబేద్కర్ జయంతి రోజైన 14వ తేదీ నుండి ఈనెల 30వ తేదీ వరకూ విస్తృత ప్రచారం చేయనున్నట్లు సిపిఎం, సిపిఐ గుంటూరు, పల్నాడు జిల్లాల కార్యదర్శులు పాశం రామారావు, గుంటూరు విజయ్‌కుమార్, జంగాల అజయ్‌కుమార్, ఎ.మారుతివరప్రసాద్ తెలిపారు. ప్రచార భేరిలో పాదయాత్రలు, గ్రూప్ సమావేశాలు, బహిరంగ సభలు నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ మేరకు వాల్‌పోస్టర్లను గురువారం ఆవిష్కరించారు. గుంటూరులోని సిపిఎం కార్యాలయం, నరసరావుపేటలోని సిపిఐ కార్యాలయాల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో వారు మాట్లాడుతూ.. కేంద్రంలో బిజెపి ▶ 2లో

నరసరావుపేటలో పోస్టర్లను ఆవిష్కరిస్తున్న విజయ్‌కుమార్, మారుతి వరప్రసాద్ తదితరులు

పెరిగిన వేడిగాలులు

పల్నాడులో వడగాల్పులు - నేడు 17 మండలాల్లో వేసవి ప్రభావం 2 లో

నేడు సిపిఎం - సిపిఐ ప్రచారభేరి ప్రారంభ సభ

విజయవాడలో బైక్ ర్యాలీ - హాజరుకానున్న ప్రకాశ్ కరత్, బినయ్ విశ్వం

ప్రజాశక్తి - విజయవాడ

'ప్రజావ్యతిరేక, నిరంకుశ, మతోన్మాద బిజెపిని సాగనంపుదాం! దేశాన్ని కాపాడుకుందా!!' నినాదంతో ఈనెల 14 నుండి 26వ తేదీ వరకు ప్రచార భేరి నిర్వహించనున్నట్లు సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి ▶ 2లో

బిజెపి దుర్మార్గాలపై గొంతెత్తుదాం

(మొదటి పేజీ తరువాయి)

అధికారంలోకి వచ్చాక ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేస్తోందని విమర్శించారు. నిత్యావసర సరుకుల ధరలు, పెట్రోలు, డీజిల్, వంటగ్యాస్ ధరలు పెద్ద ఎత్తున పెంచిందని, మరోవైపు పేదలకు ఉపాధి లేక జీవన ప్రమాణాలు తగ్గిపోయి దుర్భర జీవితం గడుపుతున్నారని అన్నారు. కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి తీరని అన్యాయం చేసిందని, ప్రత్యేక హోదా, విభజన హామీల అమలు, పోలవరం ప్రాజెక్టుకు నిధులు, రైల్వే జోన్ ఏర్పాటు ఊసే లేదన్నారు. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి, రాజధాని నిర్మాణానికి నిధులు కేటాయించలేదని విమర్శించారు. దేశ ఆర్థిక వ్యవస్థకు పట్టుగొమ్మలుగా ఉన్న ప్రభుత్వ రంగం సంస్థలను కారుచౌకగా అదాని, అంబానీలకు కట్టబెడుతున్నార అన్నారు. భారత రాజ్యాంగ మౌలిక సూత్రాలకు విరుద్ధంగా రాష్ట్రాల హక్కులను కాలరాస్తోందని, గవర్నర్ వ్యవస్థను అడ్డుపెట్టుకుని రాష్ట్రాలపై పెత్తనం చేస్తోందని మండిపడ్డారు. దళితులు, మైనార్టీలు, గిరిజనులపై దాడుల, మహిళలపై అత్యాచారాలు పెరిగిపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇదే క్రమంలో ప్రజల మధ్య మత వైషమ్యాలు రెచ్చగొడుతున్నారని మండిపడ్డారు. దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని, కేంద్రం దుర్మార్గాలపై ప్రతిఒక్కరూ గొంతెత్తాలని కోరారు. ప్రజా వ్యతిరేక, నిరంకుశ, మతోన్మాద బిజెపి ప్రభుత్వాన్ని సాగనంపుదామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా కేంద్రం బాటలోనే పయనిస్తోందని, విద్యుత్ ఛార్జీల పెంపు, వ్యవసాయ పంపుసెట్లకు మీటర్లు బిగింపు ఇందులో భాగమని తెలిపారు. పైగా రాష్ట్రానికి రావాల్సిన నిధులపైనా గట్టిగా పోరాడ్డం లేదని అన్నారు. రాష్ట్రంలో ప్రజా ఉద్యమాలపై నిర్బంధం పెరుగుతోందని, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, ఇతర అసంఘటిత రంగ కార్మికులకు ఇచ్చిన హామీలు నెరవేర్చక పోగా ఉద్యమాలపై పోలీసు నిర్బంధాన్ని ప్రయోగిస్తోందని విమర్శించారు. మూడు రాజధానుల పేరుతో రాజధాని రైతులకు ద్రోహం చేస్తోందన్నారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున జరుగుతున్న ప్రచారాన్ని విజయవంతం చేయాలని కోరారు. గుంటూరులో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఈమని అప్పారావు, సిపిఐ నగర కార్యదర్శి మల్యాద్రి, సిపిఎం నాయకులు ఎం.బాలాజి, సిపిఐ నాయకులు హనుమంతరావు పాల్గొన్నారు. నరసరావుపేటలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కె.రాంబాబు, సిపిఎం నాయకులు డి.శివకుమారి, ఎఐవైఎఫ్ జిల్లా కన్వీనర్ షేక్ సుభాని, సిపిఐ సీనియర్ నాయకులు యు.రంగయ్య, పట్టణ కార్యదర్శి వి.వెంకట్, సిపిఎం జిల్లా నాయకులు నాగేశ్వరరావు, పెద్దిరాజు, రబ్బాని, బోసు, ఎఐవైఎఫ్ ఏరియా కార్యదర్శి జి.శ్రీహర్ష పాల్గొన్నారు.

పోటీల్లో పాల్గొన్న విద్యార్థులతో ప్రిన్సిపాల్ తదితరులు

లూథరన్ హైస్కూల్‌లో వ్యాసరచన పోటీలు

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక లూథరన్ మోడల్ హైస్కూల్‌లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని గురువారం విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. అనంతరం పోటీల్లో విజేతలకు, పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు, ప్రశంసా పత్రాలు ప్రదానం చేశారు. హెచ్ఎం ఐ.మాథ్యూస్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి విశేష కృషి చేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నేటి తరానికి ఆదర్శమని పేర్కొన్నారు. కార్యక్రమ నిర్వాహకులు అనిల్‌కుమార్ దారివేముల మాట్లాడుతూ సామాజిక అసమానతలపై పోరాటం చేసి, భారత రాజ్యాంగ నిర్మాణానికి కృషి చేసిన అంబేద్కర్ మహనీయుడని కొనియాడారు. కార్యక్రమంలో ధనలక్ష్మి, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

పెరిగిన వేడిగాలులు

- **సత్తెనపల్లిలో అత్యధికంగా 42.9 డిగ్రీల ఉష్ణోగ్రత**
- **పల్నాడులో వడగాల్పులు - నేడు 17 మండలాల్లో వేసవి ప్రభావం**

నరసరావుపేట మార్గంలో ఎండతీవ్రతకు నెత్తిన వస్త్రాలు కప్పకుని కూలి పనులకు వెళుతున్నకార్మికులు

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

ఎండల తీవ్రత ఎక్కువైంది. నాలుగు రోజులుగా ఉష్ణోగ్రతలు క్రమంగా పెరుగుతుండగా ఇవి మరికొన్ని రోజులు కొనసాగుతాయని వాతావరణ శాఖ ప్రకటించింది. గురువారం పల్నాడు జిల్లా సత్తెనపల్లిలో 42.9, రెంటచింతల 42.5, రొంపిచర్ల 42.4, క్రోసూరు 42.2, గుంటూరు జిల్లా తెనాలి, ఫిరంగిపురంలో 42 డిగ్రీల అత్యధిక ఉష్ణోగ్రత నమోదై ప్రజలు వేసవితాపంతో అల్లాడిపోయారు. కాకుమాను 40.9, కొల్లిపర 41.7, మేడికొండూరు 41.6, పెదకాకాని 41.7, పెదనందిపాడు 40.4, పొన్నూరు, ప్రత్తిపాడు 40.5, తాడేపల్లి 40.9, తాడికొండ 41.4 డిగ్రీల చొప్పున ఉష్ణోగ్రత నమోదైంది. పల్నాడు జిల్లా మాచర్ల 40.9, నాదెండ్ల 41.9, వెల్దుర్తి 41.7, శావల్యాపురం 41.2, నర్సరావుపేట 41.2, నకరికల్లు 40.7, నూజెండ్ల 41.8, అమరావతి 40.9, మాచర్ల 40.9, పెదకూరపాడు 41.6 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది.

శుక్రవారం పల్నాడు జిల్లాలో 8 మండలాలు, గుంటూరు జిల్లాలో 11 మండలాల్లో వేడిగాలులు ఎక్కువగా ఉంటాయని వాతావరణ శాఖ డైరెక్టర్ అంబేద్కర్ గురువారం రాత్రి ప్రకటించారు. జిల్లాలోని చేబ్రోలు, దుగ్గిరాల, గుంటూరు, కొల్లిపర, మంగళగిరి, మేడికొండూరు, పెదకాకాని, తాడేపల్లి, తాడికొండ, తెనాలి, తుళ్లూరు, పల్నాడు జిల్లా అమరావతి, అచ్చంపేట, బెల్లంకొండ, క్రోసూరు, మాచవరం, పెదకూరపాడు, సత్తెనపల్లి, రాజుపాలెం మండలాల్లో 39 నుంచి 42 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు కావచ్చునని వాతావరణ శాఖ అంచనా వేసింది. వేసవి తీవ్రతతో ప్రజలు అల్లాడుతున్నారు. పిడుగురాళ్ల, మాచర్ల, గురజాల, నర్సరావుపేట, వినుకొండ తదితర ప్రాంతాల్లో వేడిగాలలు తీవ్రతకు పిల్లలు, వృద్ధులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం వరకూ వడగాల్పులు వీస్తున్నాయి. సాయంత్రం 5 గంటల తరువాత వేడిగాలులు కొంతమేరకు తగ్గుముఖం పడ్తున్నాయి. ఏసీలు, కూలర్లు ఉన్నవారు ఉదయం నుంచి నిరాటకంగా వినియోగించడం వల్ల విద్యుత్‌కు బాగా డిమాండ్ ఏర్పడింది. సగటున జిల్లాలో 20 శాతం విద్యుత్ వినియోగం పెరిగినట్టు అధికారులు తెలిపారు.

గ్రామీణ ప్రాంతాల్లో పొలాల్లో పనులు చేస్తున్న వ్యవసాయ కార్మికులు, ఉపాధి హామీ కూలీలు ఎండ తీవ్రతకు అవస్థ పడుతున్నారు. ఎండలో ఇళ్లకు వెళ్లలేక ఎక్కడ నీడ దొరికితే అక్కడే విశ్రాంతి తీసుకున్నారు. మరోవైపు పట్టణ ప్రాంతాల్లో, జాతీయ, రాష్ట్ర రహదారుల వెంట ఉండే భారీ చెట్లను తొలగించడం వల్ల పనుల నిమిత్తం బయటకు వచ్చిన వారు నీడ లేక రహదారులపైనే ఉరుకులు పరుగులు పెడుతూ దుకాణాల వద్ద కొద్ది సేపు నిలబడుతున్నారు. వివిధ పనుల మీద గుంటూరుకు వస్తున్న కార్మికులు ఎండ తీవ్రత నుంచి రక్షణ పొందడానికి నానా తంటాలు పడుతున్నారు.

ఆదర్శప్రాయుడు బిపి మండల్

వర్ధంతి సందర్భంగా ఘన నివాళి

గుంటూరులో నివాళులర్పిస్తున్న మేయర్ తదితరులు

ప్రజాశక్తి-గుంటూరు

ఓబిసి రిజర్వేషన్ల పితామహుడు బిపి మండల్ 41వ వర్ధంతి సందర్భంగా స్థానిక ఇన్నర్ రింగురోడ్డులోని బిపి మండల్ విగ్రహానికి పలువురు ప్రజా ప్రతినిధులు, బిసి సంక్షేమ సంఘం నాయకులు ఘన నివాళి అర్పించారు. నగర మేయర్ కావటి శివనాగ మనోహర్‌నాయుడు, ఎమ్మెల్సీ డొక్కా మాణిక్య వరప్రసాద్, చంద్రగిరి ఏసురత్నం, నాగార్జున సాగర్ ఎమ్మెల్యే నోముల భరత్, బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు, డాక్టర్ ఆలా వెంకటేశ్వరరావు, డాక్టర్ నిమ్మల శేషయ్య, కుమ్మర క్రాంతికుమార్ తదితరులు పాల్గొని నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిపి మండల్ మేజిస్ట్రేట్‌గా ఒక్కరూపాయి వేతనం కూడా తీసుకోకుండా నిజాయితీగా పనిచేసిన ఆదర్శప్రాయుడని అన్నారు. నాటి ప్రధాని మొరార్జీ దేశాయ్ వెనుకబడిన తరగతుల స్థితిగతులపై అధ్యయనం చేయటానికి 1978లో 5గురు సభ్యులతో ఏర్పాటు చేసిన కమిషన్‌కు బిపి మండల్ అధ్యక్షత వహించి, దేశం మొత్తం పర్యటించి, బిసిల స్థితిగతులపై అధ్యయనం చేసి కేంద్రానికి నివేదిక ఇచ్చారన్నారు. బిసిలకు విద్య, ఉద్యోగాల్లో, చట్టసభల్లో, ప్రైవేటు రంగంలో జనాభా థామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని, బిపి మండల్ సిఫార్సులు అమలు చేయాలని బిసి సంక్షేమ సంఘం నాయకులు కోరారు. కార్యక్రమంలో కోలా అశోక్, ఉప్పుటూరి పేరయ్య తదితరులు పాల్గొన్నారు.

మంగళగిరిలో నివాళులర్పిస్తున్న నాయకులు,తదితరులు

ప్రజాశక్తి - మంగళగిరి

బీసీ సంక్షేమ సంఘం గుంటూరు జిల్లా అధ్యక్షులు పారేపల్లి మహేష్ ఆధ్వర్యంలో బి.సి రిజర్వేషన్ పితామహుడు బిందెశ్వర్ ప్రసాద్ మండల్ వర్ధంతి సందర్భంగా మంగళగిరి నియోజకవర్గ బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో గురువారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా మహిళా కో-ఆర్డినేటర్ కాగితాల స్వాతి గౌడ్, మంగళగిరి నియోజకవర్గ జాయింట్ సెక్రెటరీ తిరువీధుల కిరణ్, నియోజకవర్గ మీడియా కన్వీనర్ బొడ్డేటి రమేష్, పలువురు మంగళగిరి పట్టణ మహిళ కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పారేపల్లి మహేష్ మాట్లాడుతూ బీసీల అభివృద్ధికి బీపీ మండల్ సిఫారసులు ఎంతగానో సహాయపడతాయని, కేంద్ర ప్రభుత్వం బీపీ మండల్ ప్రవేశపెట్టిన మండల్ సిఫారసులను అమలుపరచేంతవరకు బీసీ సంక్షేమ సంఘం పోరాటం కొనసాగిస్తుందని అన్నారు. ఈ పోరాటంలో గుంటూరు జిల్లా తరఫున తన వంతు సహాయ సహకారాలు ఎప్పుడూ సంఘానికి అందిస్తానని తెలియజేశారు.

జగన్‌ను ఓడించడం బాబు, పవన్ వల్ల కాదు

మంత్రి అంబటి రాంబాబు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

సిఎం జగన్ ప్రవేశపెట్టిన పథకాలను చంద్రబాబు నాయుడు వచ్చినా తీయలేడని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు వ్యాఖ్యానించారు. గుంటూరులోని వైసిపి ప్రాంతీయ కార్యాలయంలో గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ జగన్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలలో ఒక్కటి కూడా చంద్రబాబు తొలగించలేడన్నారు. రాజశేఖర్ రెడ్డి, జగన్ ప్రజలకు దీర్ఘకాలిక ప్రయోజనాలు కల్పించేందుకు కృషి చేశారని అన్నారు. ఉచిత విద్యుత్,ఫీజు రీయింబర్సుమెంట్, ఆరోగ్యశ్రీ వంటి పథకాలు గత 20 ఏళ్ల నుంచి నిరాటకంటా అమలు అవుతున్నాయని అన్నారు. వాలంటీర్ల ద్వారా ప్రభుత్వ సొమ్ము కొంత మందికి దోచిపెడుతున్నామని చంద్రబాబు మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. జగన్‌ను ఓడించడం చంద్రబాబు, పవన్ వల్ల కాదన్నారు. పవన్ ఒంటరిగా పనిచేస్తే అసెంబ్లీలోకి అడుగుపెట్టలేరని అన్నారు. చంద్రబాబు రాజధానిలో 20, 30 అంతస్తుల భవనాలు కడితే రాష్ట్రం మొత్తం అభివృద్ధి చెందినట్టాఅని ప్రశ్నించారు. బహుళ అంతస్తుల భవనాలే అభివృద్ధి కాదని ప్రజలు ఆర్థికంగా,సామాజికంగా అభివృద్ధి చెందితేనే అభివృద్ధి అవుతుందన్నారు. పార్టీ పెట్టి ఒక కులాన్ని మరొక కులానికి అమ్ముకునే దౌర్భాగ్యపు పరిస్థితి జనసేనకు ఉందన్నారు. వచ్చే ఎన్నికల్లో తనకు టిక్కెట్ గ్యారెంటీ లేకపోయినా గడపగడపకు తిరుగుతున్నామని ఆయన వ్యాఖ్యానించారు.

ఏసురత్నాన్ని సన్మానిస్తున్న అంబటి, డొక్కా మాణిక్యవరప్రసాద్

ఎమ్మెల్సీ చంద్రగిరికి సన్మానం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి:ఎమ్మెల్సీగా ఎన్నికయిన చంద్రగిరి ఏసురత్నంకు వైసిపి ప్రాంతీయ కార్యాలయంలో గురువారం ఘన సన్మానం జరిగింది. మంత్రి అంబటి రాంబాబు, వైసిపి జిల్లా అధ్యక్షులు డొక్కామాణిక్య వర ప్రసాద్, మేయర్ కావటి మనోహర్ నాయుడు, వైసిపి నాయకులు తాడిశెట్టి మురళీ, పార్టీ నాయకులు మాదా రాధా తదితరులు ఆయన్ను ఘనంగా సన్మానించారు. అనంతరం పార్టీ కార్యకర్తల సమావేశం జరిగింది. “జగనన్న నవ మహోత్సవం “లో భాగంగా డొక్కా మాణిక్యవరప్రసాద్ ఆధ్వర్యంలో పంచాయతీ రాజ్ విభాగం మరియు వికలాంగుల విభాగం ఆధ్వర్యంలో జగనన్న పాలనలో పంచాయతీరాజ్ విభాగం సంస్కరణలు, దివ్యంగుల అభివృద్ధి “అనే అంశం పై చర్చావేదిక నిర్వహించారు. గత నాలుగేళ్లకాలంలో అమలు చేసిన గ్రామ సచివాలయాలు, వాలంటీర్ల ద్వారా సంక్షేమ పథకాల అమలు ద్వారా పాలన వ్యవస్థను క్షేత్రస్థాయికి తీసుకువెళ్లిన ఘనత సిఎం జగన్‌కు దక్కిందని డొక్కా మాణిక్య వర ప్రసాద్ అన్నారు.

విందు వడ్డిస్తున్న గూడూరు వెంకటరావు

ఘనంగా ఇఫ్తార్ విందు

ప్రజాశక్తి -దుగ్గిరాల

టిడిపి రాష్ట్ర వాణిజ్య విభాగ కార్యదర్శి గూడూరు వెంకటరావు ఆధ్వర్యంలో గురువారం దుగ్గిరాలలోని ఆయన నివాస గృహం వద్ద ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ విందులో ఉపవాసం ఉన్న వారితో పాటు నమాజుకు వచ్చేవారిని కూడా ఆహ్వానించారు .దుగ్గిరాలలోని అలీనగర్, ముర్తుజా నగర్, చెన్నకేశవ నగర్ మసీదులకు స్వయంగా వెళ్లి ఆయన విందుకు ఆహ్వానించారు. విందు జరిగే సమయంలో స్వయంగా ఆయన దగ్గరుండి అన్ని పదార్థాలు వడ్డించారు.

నందివెలుగు శివారులో జూదరులు అరెస్టు

ప్రజాశక్తి-తెనాలి

పేకాట శిబిరంపై పోలీసులు దాడి చేశారు. రూరల్ ఎస్ఐ సిహెచ్ వెంకటేశ్వర్లు వెల్లడించిన వివరాల ప్రకారం రూరల్ గ్రామం నందివెలుగు శివారులో పేకాడుతున్న సమాచారంతో ఎస్ఐ తన బృందంతో దాడి చేశారు. ఆరుగురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి రూ.9050 నగదు,వారి మొబైల్ ఫోన్లు, ద్విచక్రవాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకుని, వారిపై కేసు నమోదు చేశారు. పోలీసులు అదుపులోకి తీసుకున్న నిందితులంతా నందివెలుగుకు చెందినవారేనని ఎస్ఐ తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే సహించే ప్రసక్తే లేదని ఎస్ఐ హెచ్చరించారు.

తాతపై మనవళ్లు దాడి

ప్రజాశక్తి -పెదనందిపాడు రూరల్

మద్యం మత్తులో ఘర్షణ పడుతున్న మనవళ్లకు సర్ది చెప్పబోయిన తాతపై వారు దాడి చేసిన సంఘటన మం డలంలోని వరగానిలో గురువారం జరిగింది. తాతయ్య నేల పాటి మోహన్‌రావు మనవళ్లు సత్యవర్ధన్, సత్య మోహన్ మద్యం సేవించి ఘర్షణ పడుతున్న మనవళ్లను ఆపేందుకు వెళ్లిన మోహన్‌రావుపై దాడి చేసి, ఆయన తలను గోడకేసి కొట్టడంతో గాయాలయ్యాయి. గాయాలపాలైన మోహన్‌రావు ఈ మేరకు పెదనందిపాడు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.ఎస్ఐ అబ్దుల్ రెహమాన్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పట్టుబడ్డ వాహనానికి నేడు వేలం

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

ఎక్సైజ్ కేసులో సీజ్ చేసిన వాహనాన్ని శుక్రవారం బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు సత్తెనపల్లి రూరల్ ఎస్ఐ ఆవుల బాలకృష్ణ తెలిపారు. శుక్రవారం ఉదయం 12 గంటలకు బహిరంగ వేలం జరుగుతుందని చెప్పారు. ఎక్సైజ్ కేసులో సీజ్ చేసిన మారుతి సుజుకి కారుకు బహిరంగ వేలం వేస్తున్నట్లు చెప్పారు. పిడుగురాళ్ళ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ దీని ధరను రూ.50 వేలుగా నిర్ణయించారని, అదనంగా 18 శాతం జీఎస్టీ ఉంటుందని వివరిం చారు. వేలం పాటలో పాల్గొన దలచిన వారు 10 శాతం డిపాజిట్ చెల్లించాలని, తమ ఆధార్ కార్డు తీసుకురావాలని అన్నారు.

టిడిపి కార్యకర్తకు వైవి ఆంజనేయులు నివాళి

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

అనారోగ్యం కారణంగా మండలం పాకాలపాడుకు చెందిన టిడిపి కార్యకర్త కొరారు నరేష్ (35) గురువారం మృతి చెందాడు. ఈ సమాచారం తెలుసుకున్న సత్తెనపల్లి మాజీ ఎమ్మెల్యే వైవి ఆంజనేయులు, నరేష్ భౌతిక కాయాన్ని సందర్శించి, పూల మాలలు వేసి నివాళులర్పించారు. నరుష్ కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

మందుల అక్రమ నిల్వ కేసులో జరిమానా

ప్రజాశక్తి-తెనాలి

అనధికారికంగా మందులు నిల్వ ఉంచిన కేసులో నిందితునికి జరిమానా విధిస్తూ న్యాయమూర్తి గురువారం తీర్పు నిచ్చారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం 2018 జనవరి 8న తెనాలి ఔషధ నియంత్రణ శాఖ అధికారులకు అనధికారికంగా డ్రగ్స్ నిల్వపై సమాచారం అందింది. అప్పటి గుంటూరు డ్రగ్ ఇన్‌స్పెక్టర్ సి.హెచ్. హరిప్రసాద్,

తెనాలి ఇన్‌స్పెక్టర్ పద్మ, డ్రగ్ ఇన‌స్పెక్టర్ మంగమ్మ మధ్యవర్తులతో స్థానిక సాలిపేటలోని మురికిపూడి వేణు గోపాల్ ఇంటిని సోదా చేశారు. సాయంత్రం నాలుగు గంటల నుంచి తెల్లవారు జాము మూడు గంటల వరకు నిర్వహించిన సోదాల్లో కొన్ని ఫిజీషియన్ శాంపిల్స్ (నాట్ ఫర్ సేల్) గుర్తించారు. అదే ఇంట్లో 2వ అంతస్తులో కూడా తనిఖీ చేయగా అక్కడ కూడా అనధికారికంగా ఉన్న డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నారు. మొత్తం 191 రకాలు డ్రగ్స్ స్వాధీనం చేసుకుని వేణుమాధవ్‌ను విచారించి, అతని వద్ద ఎటువంటి లైసెన్స్ లేదని గుర్తించారు. మందులను మెడికల్ రిప్రజంటేటివ్‌ల వద్ద తరచుగా కొనుగోలు చేసి తన ఇంట్లో నిల్వ చేసి అమ్ము కుంటున్నట్లు గుర్తించి, అతనిపై కేసు నమోదు చేశారు.

నిందితునిపై నేరం రుజువు కావడంతో నిందితునికి రు.30 వేలు జరిమానా విధిస్తూ తెనాలి మొదటి అద నపు జూనియర్ సివిల్ జడ్జి మహ్మద్ రహంతుల్లా తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ తరఫున ఎపిపి పరిశపోగు సునీల్ కుమార్ వాదించారు.

'అభయ ఫౌండేషన్' ఆధ్వర్యంలో ఉపాధి కల్పన కోర్సులు

ప్రజాశక్తి-మాచర్ల

నిరుపేద మహిళలు, నిరుద్యోగ యువకులు తమ కాళ్ళపై తాము నిలబడేందుకు అవసరమైన ఉపాధి కల్పన కోర్సులను అందిస్తున్నట్లు అభయ ఫౌండేషన్ చైర్మన్ బాలచంద్ర తెలిపారు. పట్టణంలో ఉచితంగా విద్యను అందించే సత్యసాయి సేవా సమితి పాఠశాలలో గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో బాలచంద్ర మాట్లాడుతూ పూర్తిగా హైదరాబాద్‌కు చెందిన స్వచ్ఛంద సంస్థ అని, హైదరాబాద్‌లో పారిశ్రామికవేత్తలు, దాతలు అందించే సహకారంతో ఫౌండేషన్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నట్లు వివరించారు. సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో మాచర్లలో 40 రోజుల స్వల్ప కాలిక బ్యూటిషియన్ కోర్సును పూర్తి చేయడం జరిగిందన్నారు. ఈ శిక్షణలో పేద మహిళలు 40 మంది పాల్గొని శిక్షణ సద్వినియోగం చేసుకున్నట్లు తెలిపారు. త్వరలో డ్రైవింగ్, కుట్టు శిక్షణ, సెల్ ఫోన్ రిపేరింగ్ లాంటి స్వల్పకాలిక కోర్సులను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ప్రతి వేసవి కాలంలో మాచర్లలో ప్రధాన రహదారి వెంట ఎండలో ఉండి చిరువ్యాపారం చేసుకోనే వారికి గొడుగులు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు గురువారం సత్యసాయి సేవా సమితి ద్వారా 15 గొడుగులను అందజేశామన్నారు.

కారు దగ్ధం - ముగ్గురు పాస్టర్లు సురక్షితం

ప్రజాశక్తి - రెంటచింతల

మండల కేంద్రమైన రెంటచింతలలో చిన్న కాలువ సమీపంలో గురువారం మధ్యాహ్నం మారుతి సుజుకి 800 కారు ప్రమాదవశాత్తు కాలిపోయింది. ఎస్సై సమీర్ బాషా తెలిపిన వివరాల ప్రకారం దాచేపల్లి నుండి రెంటచింతలలోని లూథరన్ గర్ల్స్ హైస్కూల్లో నిర్వహించే వెస్ట్ గుంటూరు సినడు వైస్ బిషప్ ఎన్నికల్లో పాల్గొనేందుకు పాస్టర్లు మాచర్ల మోజేష్, ఏసుదాసు, శ్యామ్‌లు కారులో బయలుదేరారు. శ్యామ్ కారు నడిపారు. రెంటచింతల పొలిమేరలోకి రాగానే ఇంజన్ భాగం నుంచి పొగ రావడంతో వెంటేనే కారు ఆపి, ముగ్గురు పాస్టర్లు కిందకు దిగిపోయారు. ఎవరికి చిన్నపాటి గాయం కూడా కాలేదని ఎస్ఐ తెలి పారు ఆ తర్వాత మంట లను ఆర్పారు. ముగ్గురు పాస్టర్లు ఎన్నికల కార్యక్రమంలో పాల్గొని వారి ఓటు హక్కును వినియోగించు కున్నారు.

2 నెలలుగా తెలియని ఆచూకీ

ప్రజాశక్తి-దుగ్గిరాల

గత రెండు నెలల నుండి తన తండ్రి ఆచూకీ తెలియడం లేదని చిలువూరుకు చెందిన శాంతి సుధాకర్ గురువారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. తమ తండ్రి చదలవాడ ఆనందరావు (80) మతి స్థిమితం లేక ఇంటి నుండి వెళ్లిపోయాడని బంధువుల ఇంటి కి వెళ్లి వాకబు చేసినా ఫలితంలేదని ఫిర్యాదులో పేర్కొన్నారు.

రంజాన్ వేళలు

ఇఫ్తార్ (శుక్రవారం సాయంత్రం) : 6.28

సహరీ (శనివారం ఉదయం) : 4.35

మిర్చి నిల్వలు

	బ్యాగులు
మిర్చి దిగుమతి :	1,25,628
మిర్చి ఎగుమతి :	1,27,324
మిర్చి నిల్వ :	88,490

మిర్చి ధరలు

	రూపాయలలో
334	9,000 - 24,000
నెం.5	12,800 - 19,500
273	10,000 - 21,800
341	10,000 - 24,000
4884	16,500 - 19,000
సూపర్ 10	16,500 - 20,000
నాన్ ఎసి	
తేజ	9,000 - 23,000
బడిగి	10,000 - 26,000
దేవనూరు డీలక్స్	10,000 - 22,000
తాలుకాయలు	6,000 - 13,000

మహారాజశ్రీ విజయవాడ ఫ్యామిలీ జడ్జి వారి కోర్టులో

F.C.O.P. No. 1618/2021

Between:
1. Challa Durga @ Lakshmi Durga Bhavani
2. Challa Prasanthi
No.2 Beaing minor Rp. by her mother ... Petitioner

AND

Challa Srinivas, S/o Vasantha Rao, R/o. D.No.90-4-967, Peddamma Colony, 1st Line, Guntur. .... Respondent

పై నెంబరు పిటిషన్‌లోని రెస్పాండెంట్ అయిన మీ యొక్క హాజరు నిమిత్తము శ్రీ కోర్టువారు ది.02-05-2023నకు వాయిదా వేసినారు. కావున ది.02-05-2023న ఉదయం గం.10.30 ని.లకు మీరు స్వయముగా గానీ, న్యాయవాది గారి ద్వారా గానీ హాజరై ఆక్షేపణలు ఉన్న తెలుపుకోవలెను. లేనియెడల పిటిషన్ మీ పరోక్షమున తీర్మానించబడును.

/// BY COURT ORDER ///

Challa Durga @ Lakshmi Durga Bhavani
... Petitioner
Vijayawada

నోటీసు ప్రకటన...
నరసరావుపేట అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో..
I.P NO. 28/2021.

Between:-
తక్కెళ్లపాటి బాబు. వగైరాలు ..... పిటిషనర్లు.
V/S
నాతాని వీరాంజనేయులు(లేట్) వగైరాలు .... రెస్పాండెంట్లు

To,
R4) నాతాని శ్రీవల్లి w/o వీరాంజనేయులు (లేట్)
R5) నాతాని దేవాన్ష్ S/o వీరాంజనేయులు(లేట్)
మై॥ గా॥ తల్లి: నాతాని శ్రీవల్లి, Both are R/o D. No. 1-123, పోలేరమ్మ దేవస్థానం దగ్గర, సాతులూరు, నాదెండ్ల మండలం, చిలకలూరిపేట జె.సి.జె.సి.

పై నెంబర్ పిటిషన్ లోని 4 మరియు 5వ రెస్పాండెంట్లకి ఎన్ని పర్యాయములు నోటీసులు జారీచేసినను గ్రామంలో ఉండి కూడా ఉద్దేశ్య పూర్వకంగా తీసుకోని కారణంగా, మరియు I.A. 146/2022 గార్డియన్ పిటిషన్ లోని 5వ రెస్పాండెంట్ మైనర్ అయినందున గార్డియన్ గా 4వ రెస్పాండెంట్ కి ఎన్ని పర్యాయములు నోటీసులు జారీ చేసినను గ్రామంలోనే ఉండి కూడా నోటీసులు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున సదరు రెస్పాండెంట్లకి పేపర్ పబ్లికేషన్ ద్వారా నోటీసు నిమిత్తం ది. 27-04-2023 తేదీకి వాయిదా అయి ఉన్నది. సదరు వాయిదా తేదీ ఉదయం 10:30 నిమిషాలకు స్వయంగా గాని న్యాయవాది గారి ద్వారా కానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను.లేని యెడల మీ పరోక్షమందు తీర్మానించబడును.

శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో
వాయిదా.. 27-04-2023

పి.హరినాథ్ బాబు,
బి.సలీం,
న్యాయవాదులు.
అరండల్ పేట, నరసరావుపేట,
పల్నాడు జిల్లా. సెల్ :9866147048

మహారాజశ్రీ దరిశి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A. No. 906/22
in
O.S .No. 4/2003

1. దేవినేని నరసమ్మ Died her L.R.
2. కోటపాటి వెంకటేశ్వర్లు ....పిటీషనర్లు / వాదులు

and

1. కటికల నాగేశ్వరరావు వగైరా ....రెస్పాండెంట్స్ / ప్రతివాదులు

రెస్పాండెంట్స్ ఆర్17,
టు,
కప్ప నాగమణి భర్త జనార్ధనరాజు, 40 సం॥లు, హిందు, వ్యవసాయం,ఆర్/ఒ రామిరెడ్డిపేట, నర్సారావుపేట (టౌన్, మండలం), పల్నాడు జిల్లా.
ఆర్18, కె. వెంకటలక్ష్మి D/o. కందుకూరి సుబ్బమ్మ , C/o. కప్ప నాగమణి, 36 సం॥లు, హిందు, వ్యవసాయం, ఆర్/ఒ రామిరెడ్డిపేట, నర్సారావుపేట (టౌన్, మండలం), పల్నాడు జిల్లా.

పై నెంబరు గల దావా నందు పిటీషనర్లు / వాదులు, రెస్పాండెంట్స్ మరియు ప్రతివాదుల పైన దావా దాఖలు చేసి దరిమిలా దావా పెండింగ్‌లో ఉండగా 5వ ప్రతివాది అయిన కందుకూరి సుబ్బమ్మ మరణించగా ఆమె వారసులుగా మిమ్ములను దావా నందు చేర్చుటకు గాను పిటీషనర్లు U/o 22 Rule 4 C.P.C.క్రింద పిటీషన్ దాఖలు చేసి అనేకమార్లు మీకు కోర్టు ద్వారా అనేక నోటీసులు పంపినప్పటికి మీరు తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నందు వలన పేపరు ద్వారా నోటీసు జారీ చేసియున్నారు. కనుక మీరు పై కోర్టు వారి ఎదుట తేది 18-04-2023న స్వయంగాగానీ, వకీలు ద్వారాగానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపు కొనవలసినది. లేని యెడల మీ పరోక్షమందు కేసు విచారించి తీర్మానించబడునని ఖండితముగా తెలియ జేయడమైనది.

(శ్రీకోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
వాయిదా తేది : 18-04-2023

ఇట్లు
కె.శ్రీనివాస్,
న్యాయవాది
మార్కాపురం, ప్రకాశం జిల్లా,
సెల్ : 6303654394

నోటీసు ప్రకటన...
మహారాజ శ్రీ నరసరావుపేట అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో..
I.P NO. 33/2019.

Between:-
జవ్వాజి వెంకట నాగ సత్యనారాయణ... పిటిషనర్.
V/S
చేపూరి కోటేశ్వరరావు మరియు వగైరాలు ...రెస్పాండెంట్లు

To,
R19) కొలిపర్తి శివకృష్ణ S/o సాంబశివరావు D.No 11-2-22, కోట సెంటర్ నరసరావుపేట.
R21) దాచేపల్లి భాగ్యలక్ష్మి w/o unknown, D. No. 36-1-25, రామిరెడ్డిపేట నరసరావుపేట.
R22) అడ్డగిరి సీతయ్య S/o సాంబశివరావు, D. No. 11-4-34, నంబూరుబజార్, నరసరావుపేట.
R30) చేపూరి విషాలి D/o. కోటేశ్వరరావు D.No. 9-2-4 అరండల్ పేట, నరసరావుపేట.
R38) చలువాది సతీష్ కుమార్ S/o unknown D.No. 20-2-15, కోట సెంటర్ నరసరావుపేట.
R39) షేక్ అజిమూన్ w/o unknown, వాసవి నగర్, నరసరావుపేట.
R41) దర్శి సూర్య వెంకట రమేష్ S/o Not unknown, D.No. 45-34-1, సత్యనారాయణ పురం విజయవాడ.
R43) రామకృష్ణ s/o Not unknown, D.No. 3-65, ప్రకాష్ నగర్, నరసరావుపేట.
R44) లక్కిరెడ్డి పద్మ w/o Not unknown, D.No 45-21/56, 16th X Road, నాచారం,హైదరాబాద్.
R45) కొత్తూరి ప్రసన్నలక్ష్మీ D/o గోపాలకృష్ణన్ (గాజుల గోపయ్య), నరసరావుపేట.
R47) కొల్లిపర అన్నపూర్ణ w/o unknown కోట సెంటర్, నరసరావుపేట.
R49) కృష్ణ కుమారి w/o Not unknown, D.No. 3-26-1,పెద్ద చెరువు, నరసరావుపేట.
R51) డోగిపర్తి అనంతలక్ష్మీ w/o శ్రీనివాసరావు D.No. 9-56-4, భరంపేట, నరసరావుపేట.
R52) మొగల్ గఫార్ S/o ఖాదర్, D.No. 12-4-54, రామిరెడ్డిపేట, నరసరావుపేట.
R53) M. సుమతీ w/o Not unknown, కోట సెంటర్, నరసరావుపేట.

పై నెంబర్ పిటిషన్ లోని రెస్పాండెంట్లకి ఎన్ని పర్యాయములు నోటీసులు జారీ చేసినను గ్రామంలోనే ఉండి కూడా తీసుకొనక కాలయాపన చేయుచున్నందున సదరు రెస్పాండెంట్లు 19,21, 22, 30,38,39,41,43,44,45,47,49,51,52 మరియు 53 కు పేపర్ పబ్లికేషన్ ద్వారా నోటీసు నిమిత్తం ది. 28-04-2023వ తేదీకి వాయిదా వేసియున్నారు. సదరు వాయిదా తేదీన ఉదయం మీరు 10:30 ని.లకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా కానీ న్యాయవాది గారి ద్వారా కానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమందు తీర్మానించబడును.

శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో....
వాయిదా ది. 28-04-2023.

ఇట్లు.
బి.సలీం,
పిటిషనర్ తరపు న్యాయవాది,
నరసరావుపేట, పల్నాడు జిల్లా.

ప్రజాశక్తి
www.prajasakti.com
శుక్రవారం
14 ఏప్రిల్ 2023

సెలవు రోజుల్లోనూ క్యాష్ కౌంటర్లు

ప్రజాశక్తి-గుంటూరు : జిఎంసి పరిధిలో 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఆస్తి పన్ను ఏకమొత్తంగా, ఏప్రిల్ నెలాఖరులోపు చెల్లించే వారికి ఐదు శాతం రాయితీ లభిస్తుందని నగర కమిషనర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ముందస్తు పన్నుల చెల్లింపునకు వీలుగా సెలవు రోజుల్లోనూ క్యాష్ కౌంటర్లు పనిచేస్తాయని, నగర ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి డిమాండ్ మొత్తం ఆన్‌లైన్‌లో పొందుపరిచామని పేర్కొన్నారు. ఆస్తి, ఖాళీ స్థల పన్నుదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరుచుకొని నెలాఖరులోగా పన్నులు చెల్లించాలని కోరారు.

15న 'రసధ్వని' పుస్తక ఆవిష్కరణ సభ

ప్రజాశక్తి-గుంటూరు : సుప్రసిద్ధ రచయిత డాక్టర్ సంజీవదేవ్ సాహిత్యం, జీవితంపై ప్రసిద్ధ రచయితలు రమణ, ఎస్.ఆర్.తపస్వి, వెనిగళ్ళ వెంకటరత్నంల ద్వారా కూర్పు చేసిన 'రసధ్వని' పుస్తక ఆవిష్కరణ సభ ఈనెల 15న సాయంత్రం 5 గంటలకు స్థానిక బృందావన్ గార్డెన్స్, అన్నమయ్య గ్రంథాలయం ధార్మిక విజ్ఞాన ప్రాంగణంలో నిర్వహిస్తున్నట్లు డాక్టర్ సంజీవ ఫౌండేషన్ కార్యదర్శి యడ్లపల్లి వెంకటేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు పుస్తకావిష్కరణ చేస్తారన్నారు. అలాగే కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత డాక్టర్ పాపినేని శివశంకర్, వరంగల్ ప్రాంతీయ ఇంజినీరింగ్ కళాశాల ప్రొఫెసర్, ఆచార్య లంకా కృష్ణానందలు పాల్గొంటారని చెప్పారు.

ఏప్రిల్ చివరి వరకూ సాగు నీరివ్వకుంటే ఉద్యమం

సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయకుమార్

ప్రజాశక్తి - నరసరావుపేట

నాగార్జున సాగర్ కుడి కాలువ పరిధిలో పల్నాడు జిల్లాలో ఇప్పటికి దాళ్వా వరి, మొక్కజొన్న, పసుపు, మిర్చి పంటలు సాగులో ఉన్న నేపథ్యంలో ఏప్రిల్ నెల చివరి వరకు కుడి కాలువ ద్వారా నీరు ఇచ్చి రైతాంగాన్ని ఆదుకోవాలని సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయ్ కుమార్ డిమాండ్ చేశారు. స్థానిక కోటప్పకొండ రోడ్డులోని పల్నాడు విజ్ఞాన కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో విజయ్ కుమార్ మాట్లాడుతూ ఈ నెల చివరి వరకు సాగు నీరు ఇవ్వకపోతే రైతులు పంటలు నష్ట పోతారనే అంశాన్ని వ్యవసాయ శాఖ అధికారులు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి, నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ నిర్వహణ సిబ్బందికి వివరించక పోవడం శోచనీయమన్నారు. గిట్టుబాటు ధరలు లేక, తెగుళ్ల చీడ పీడల బాధ భరించలేక మరోవైపు ప్రకృతి వైపరీత్యాలతో ఇప్పటికే వ్యవసాయంలో నష్టాలు వచ్చి అన్నదాతలు దివాళా తీసే పరిస్థితి నెలకొందని పంట చేతికి వచ్చే ఇటువంటి పరిస్థితిలో నాగార్జున సాగర్ లో నీటి లభ్యత ఉన్నప్పటికీ సరఫరా నిలిపివేస్తే ప్రభుత్వం చేసిన తప్పుగా పరిగణించాల్సి వస్తుందన్నారు. నీటి విడుదల తక్షణమే చేయాలని లేని యెడల రైతాంగం కోసం ఏ క్షణం అయినా ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. సాగునీటి విడుదలకై పోరాటం చేసే అన్ని రైతు కౌలు రైతు సంఘాలకు సిపిఎం మద్దతు ఉంటుందని విజయ్ కుమార్ పేర్కొన్నారు. సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యురాలు డి.శివ కుమారి సిపిఎం పట్టణ కార్యదర్శి షేక్ సిలార్ మసూద్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న గుంటూరు విజయ్ కుమార్

ప్రజావ్యతిరేక, నిరంకుశ, మతోన్మాద, బిజెపిని సాగనంపుదాం - దేశాన్ని కాపాడుకుందాం

నేటి నుండి సిపిఎం, సిపిఐ ప్రచార భేరీ

దేశ సమైక్యత, సమగ్రత, రాజ్యాంగ విలువల పరిరక్షణ, రాష్ట్రానికి ప్రత్యేక హోదా, విభజన హామీల అమలు, విశాఖ ఉక్కు పరిరక్షణ, కార్పొరేట్ దోపిడీకి చెల్లుచీటీ, రాష్ట్రాభివృద్ధి, సామాన్య ప్రజల రక్షణే ప్రధాన కర్తవ్యంగా సాగే పాదయాత్రలు, ప్రచార సభలలో ప్రజలందరూ పాల్గొనాలని సిపిఎం, సిపిఐ నాయకులు విజ్ఞప్తి చేస్తున్నారు.

ప్రజాశక్తి-గుంటూరు

కేంద్ర బిజెపి ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ నేటి నుండి నెలాఖరు వరకూ చేపట్టిన ప్రచార భేరి కార్యక్రమంలో శుక్రవారం ఉదయం 11 గంటలకు స్థానిక లాడ్జి సెంటర్ వద్ద నుండి ప్రారంభం అవుతుందని సిపియం, సిపిఐ నగర కార్యదర్శులు కె.నళినీకాంత్, కె.మల్యాద్రి తెలియజేశారు. తొలుత అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి, ప్రచార భేరి ప్రారంభిస్తామన్నారు. గురువారం స్థానిక సిపియం కార్యాలయంలో వారు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 15 రోజులు పాటు గుంటూరు నగర వ్యాపితంగా ప్రచార బేరి కార్యక్రమం నిర్వహిస్తామని 10 చోట్ల సభలు ఉంటాయని తెలిపారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్పొరేట్లకు వరాలు సామాన్యులపై భారాలు మోపుతున్నదని విమర్శించారు. రూ.100 లక్షల కోట్లు అప్పు భారం ప్రజల నెత్తిన మోపారన్నారు. కేంద్రం ప్రత్యేక హోదా, విభజన హామీల అమలు, రాజధాని ఏర్పాటు, వెనకబడిన ప్రాంతాల అభివద్ధి తదితర అంశాలలో ఆంధ్ర రాష్ట్రానికి అన్యాయం చేసిందని విమర్శించారు. అయినా రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి తలొగ్గి పనిచేస్తుందని, ప్రధాన ప్రతిపక్ష పార్టీలు తెలుగుదేశం, జనసేన కూడా కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించట్లేదని అన్నారు. రాష్ట్రంలో వామపక్షాలు మాత్రమే బిజెపి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక చర్యలపై ఉద్యమాలకు పూనుకుంటున్నాయని తెలిపారు. మోడీని గద్దె దింపండి దేశాన్ని కాపాడండి అనే నినాదంతో పెద్ద ఎత్తున ప్రచారం జరగబోయే ప్రచారాన్ని విజయవంతం చేయాలని కోరారు. విలేకరుల సమావేశంలో సిపిఎం నాయకులు కె.శ్రీనివాస్ బి.ముత్యాలరావు ఖాసిం వలి, సిపిఐ నాయకులు మరియదాస్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-తాడేపల్లి

కేంద్రం ప్రభుత్వం అవలంభిస్తోన్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరకంగా ప్రచార భేరి నిర్వహిస్తున్నట్లు వామపక్షాల నాయకులు తెలిపారు. గురువారం అమరారెడ్డి భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారుమాట్లాడారు. శుక్రవారం 8 గంటలకు పట్టణంలోని ప్రకాష్‌నగర్ సెంటర్‌లో అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తామని నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా జరిగే బైక్‌ర్యాలీని సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు ప్రారంభిస్తారని తెలిపారు. ప్రకాష్‌నగర్ నుంచి ఎంఆర్ఒ కార్యాలయం, మున్సిపల్ కార్యాలయం మీదుగా ఒకటో వార్డు, కొత్తూరు, క్రిష్టియన్ పేట వరకు ర్యాలీ జరుగుతుందని వివరించారు. బిజెపి విధానాలకు వ్యతిరేకంగా ఈ నెల 18 నుంచి 20వ తేదీ వరకు పట్టణంలో ప్రచారం నిర్వహిస్తామని నాయకులు తెలిపారు. 24వ తేదీ వామపక్షాల అధ్వర్యంలో మంగళగిరిలో జరిగే బహిరంగ సభకు ఇరుపార్టీల అగ్రనాయకులు హాజరుకానున్నారని తెలిపారు. సమావేశంలో సిపిఎం, సిపిఐ నాయకులు బూరుగ వెంకటేశ్వర్లు, డి.శ్రీనివాసకుమారి, వేముల దుర్గారావు, భాస్కరరెడ్డి, దశరథరామిరెడ్డి, కంచర్ల కాశయ్య, టి.వెంకటయ్య పాల్గొన్నారు.

ప్రజాశక్తి మంగళగిరి

సిపిఎం, సిపిఐ ఆధ్వర్యంలో మంగళగిరి రూరల్ మండల గ్రామాల్లో పాదయాత్రను చేపట్టనున్నట్లు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఈమని అప్పారావు తెలిపారు. గురువారం మంగళగిరిలోని స్థానిక సిపిఎం కార్యాలయంలో మంగళగిరి మండల కమిటీ సమావేశం వి. పూర్ణయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఈమని అప్పారావు మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరిస్తూ పాదయాత్ర నిర్వహిస్తున్నామని దీన్ని ప్రజలందరూ ఆదరించాలని కోరారు. సమావేశంలో సిపిఎం మండల నాయకులు భీమిరెడ్డి కోటేశ్వరి, ముసలి పకీరయ్య, కాజ శంకర్రావు, టి .ప్రసాద్ రెడ్డి, సింహాద్రి సుమ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - పెదకాకాని

కేంద్ర ప్రభుత్వ కార్పొరేట్ మతోన్మాద విధానాలపై ప్రచార బేరి నిర్వహిస్తామని పెదకాకానిలో సిపిఎం, సిపిఐ నాయకులు తెలిపారు. దీనికి సంబంధించి గురువారం మండల కేంద్రమైన పెదకాకానిలో సిపిఎం, సిపిఐ ఆధ్వర్యంలో వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సిపిఎం పెదకాకాని మండల కార్యదర్శి నన్నపనేని శివాజీ, సిపిఎం నాయకులు ఎం శ్రీనివాసరావు, ఎస్ నీలాంబరం, బి సాంబయ్య, పొన్నూరు అసెంబ్లీ నియోజకవర్గం సిపిఐ కార్యదర్శి పి సత్యనారాయణ, కార్యవర్గ సభ్యులు కె అగస్టీన్, బి నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - దుగ్గిరాల

కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా కేంద్ర కమిటీ ఆదేశాల మేరకు సిపిఎం సిపిఐ ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రం దుగ్గిరాలలో పోస్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు వల్లభనేని సాంబశివరావు, జెట్టి బాలరాజు , యన్ యోగేశ్వర రావు, వై బ్రహ్మేశ్వర రావు, సీపీఐ నాయకులు జాలాది జాన్ బాబు, కంచర్ల కాశయ్య, చిన్న తిరుపతయ్య పాల్గొన్నారు.

ప్రజాశక్తి - తుళ్లూరు

కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ సిపిఎం,సిపిఐ అధ్వర్యంలో ఏప్రియల్ 14 నుంచి 30 వరకు జరిగే ప్రచారభేరిని విజయవంతం చేయాలని సిపిఎం రాజధాని డివిజన్ కార్యదర్శి ఎం రవి పిలుపు నిచ్చారు. శుక్రవారం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని తుళ్లూరులో అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళు లర్పించిన అనంతరం రాజధాని గ్రామాల్లో ప్రచారభేరి నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. గ్రూప్ సమావేశాలు, కరపత్రాల పంపిణీ, వివిధ రూపాల్లో ప్రచార కార్యక్రమం జరుగుతుందని అన్నారు. గురువారం ఉండవల్లి సిపిఎం కార్యాలయంలో ఈమని రామారావు అధ్యక్షతన జరిగిన సిపిఎం రాజధాని డివిజన్ కమిటీ సమావేశంలో రవి మాట్లాడుతూ,కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రోజురోజుకీ ధరలు పెంచుతూ సామాన్యుల నడ్డి విరుస్తుందని ఆందోళన వ్యక్తంచేశారు. అదానీ, అంబానీ లాంటి కార్పొరేట్ శక్తులకు దేశ సంపదను కారు చౌకగా కట్టబెడుతుందని అన్నారు.నిత్యవసర వస్తువులు, గ్యాస్,పెట్రోల్, డీజిల్ , చివరకు జబ్బుల నివారణకు వినియోగించే ఔషధాల ధరలు కూడా పెంచి సామాన్యులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తోందని మండిపడ్డారు. మరోవైపు మత ఉద్రిక్తతలు రెచ్చగొడుతూ ప్రజల మధ్య చిచ్చు పెడుతుందని అన్నారు. రాష్ట్రంలోని వైసీపీ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకించకపోగా,బిజెపి ప్రభుత్వానికి, మోడీకి అనుకూలంగా వ్యవహరిస్తుందని అన్నారు.ఈ విధానాలకు వ్యతిరేకంగా సిపిఎం సిపిఐ ఆధ్వర్యంలో ఏప్రిల్ 14 నుండి 30 వరకు దేశవ్యాప్తంగా జరిగే ప్రచార కార్యక్రమంలో భాగంగా రాజధాని గ్రామాల్లో జరిగే ప్రచారంలో ప్రజలు భాగస్వాములు కావాలని రవి కోరారు. సమావేశంలో సిపిఎం రాజధాని డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు వల్లభాపురం వెంకటేశ్వరరావు,డివిజన్ నాయకులు ఎస్ కె ఎర్ర పేరు, పేరం బాబురావు,చేవూరి నందాజీ తదితరులు పాల్గొన్నారు.

గుంటూరులో సమావేశంలో మాట్లాడుతున్న నళినీకాంత్, మల్యాద్రి

మంగళగిరి సమావేశంలో మాట్లాడుతున్న ఈమని అప్పారావు

ఉండవల్లిలో మాట్లాడుతున్న ఎం రవి

తాడేపల్లిలో

పెదకాకానిలో

దుగ్గిరాలలో

అణగారిన వర్గాల్లో వెలుగులు నింపిన మహనీయుడు అంబేద్కర్

అక్కిదాసు కిరణ్‌కుమార్, ఎస్సీ, ఎస్టీ, బీసి, మైనారిటి ఐక్యవేదిక వ్యవస్థాపకులు, తెనాలి.

ప్రజాశక్తి-తెనాలి

భారత రాజ్యాంగ నిర్మాత, అణగారిన వర్గాలకు స్ఫూర్తి ప్రదాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని ఎస్సీ, ఎస్టీ, బిసి మైనారిటి ఐక్యవేదిక వ్యవస్థాపకులు అక్కిదాసు కిరణ్‌కుమార్ అన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్య దశలో తన విద్యాభ్యాసంతోనే ప్రారంభమైన అంటరాని తనాన్ని ప్రత్యక్షంగా అనుభవించాడన్నారు. ప్రత్యక్ష అనుభావాలే పాఠాలుగా నేర్చిన ఆయన అట్టడుగు వర్గాల్లో వెలుగులు నింపేందుకు ఎంతో కృషి చేశారు. భారత రాజ్యాంగం ద్వారా ప్రపంచ మేధావిగా, దేశానికే దిక్సూచిగా వెలుగొందుతున్నాడన్నారు. ప్రపంచంలోనే అత్యంత, అతి పెద్ద లిఖిత పూరిత రాజ్యాంగ రూపకర్తగా, ఆయన ఖ్యాతి గడించారు. దేశ తొలి న్యాయమంత్రిగా కీర్తిని గడించారన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతిగా పిలువబడుతున్న అంబేద్కర్ స్ఫూర్తితోనే ఎస్సీ, ఎస్టీ, బీసి, మైనారిటీ ఐక్యవేదిక ఆవిర్భవించిందన్నారు.ఆయన 132వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు.

ప్రపంచ మేధావి డాక్టర్ బిఆర్ అంబేద్కర్

డాక్టర్ కారుమంచి రవికుమార్, తెనాలి

బోధించు, సమీకరించు, పోరాడు అన్న సందేశాత్మక నినాదంతో దళిత జాతి అభ్యున్నతికి పునాది వేసిన మహనీయుడు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని ప్రముఖ అంబేద్కర్ వాది డాక్టర్ కారుమంచి రవికుమార్ అన్నారు. అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో ఆత్మ న్యూనతా భావానికి గురైన అట్టడుగు వర్గాల చైతన్యానికి అంబేద్కర్ మార్గదర్శిగా నిలిచారన్నారు. అస్పృశ్యత, అంటరాని తనం వంటి అసమానతలను సవాలుగా స్వీకరించి, వాటిని రూపు మాపేందుకు ఎంతో స్ఫూర్తిదాయకమైన రాజ్యాంగాన్ని రూపొందించారన్నారు. దేశవిదేశాల్లో విద్యాభ్యాసం చేసిన ఆయన అనితర సాధ్యమైన విజయాలను సొంతం చేసుకుని, ప్రపంచ మేధావిగా గుర్తింపు పొందారన్నారు. అణగారిన వర్గాలపై విమర్శకుల నోళ్లు మూయించారన్నారు. ఉన్నత వర్గాలకే సాధ్యమన్న ఉన్నత విద్య అన్ని వర్గాల్లో విస్తరించటానికి ఆయన రచించిన స్ఫూర్తిదాయకమైన రాజ్యాంగమే కారణమన్నారు. దేశం గర్వించే రీతిలో రాజ్యాంగ నిర్మాతగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వేనోళ్ళ కొనియాడబడుతున్నారన్నారు. మానవ హక్కుల ప్రధాతగా కొనియాడబడుతున్న అంబేద్కర్ జయంతిని వాడ వాడలా ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించుకోవటం దేశానికే గర్వకారణంగా చెప్పారు. జాతి యావత్తూ ఆయనకు రుణపడే ఉంటుందన్నారు.

ఐక్య ఉద్యమాలతో హక్కుల సాధన

యాతాటి కిషోర్ కుమార్, బహుజన సమాజ్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు

శతాబ్దాలు గడిచినా దళితులు నేటికీ వివక్షకు గురవుతున్నారని బహుజన సమాజ్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు, పొన్నూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి యాతాటి కిషోర్ కుమార్ తెలిపారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా వారు మాట్లాడారు. రాజ్యాంగంలో 17వ అధికరణ కింద అంటరానితనం, కులవ్యవక్ష నిషేధించడమైందని తెలిపారు. బడ్జెట్లో దళితులకు చట్టప్రకారం నిధులు కేటాయించకుండా ప్రభుత్వమే రాజ్యాంగం ఉల్లంఘన చేస్తుందన్నారు. దళితులకు అండగా ఆత్మగౌరవం సమానత్వం కొరకు ఐక్య ఉద్యమాలు మరింత ఉధృతంగా చేయాల్సిన అవసరం ఉందన్నారు. 75 సంవత్సరాల స్వాతంత్ర్యం తర్వాత కూడా దళితులు అగ్రవర్ణాలతో కలిసి నివసించకూడదు, అందరితో పాటు సహపంక్తి భోజనాలు చేయకూడదు, దేవాలయాల్లో ప్రవేశం లేదు. చదువుకున్న, విద్యావంతులైన దళిత ఉద్యోగులకు పట్టణాల్లో అద్దెకు ఇళు ఇచ్చే పరిస్థితి లేదన్నారు. దళితులు చైతన్యమై ప్రశ్నిస్తే దాడులు, అవమానాలు, హత్యలు చేస్తారన్నారు. వాటిపై కేసులో పెట్టిన రాజీలు చేసుకోవాలని భయభ్రాంతులకు గురిచేస్తారన్నారు. అప్పటికి మాట వినకపోతే కౌంటర్ కేసులు పెడతారు. అప్పటికీ నిలబడిన దళితుల విషయంలో కేసు విచారణ ఆలస్యం చేసి తప్పుడు కేసులు బనాయిస్తారు. లీగల్ ఒపీనియన్, కుల ధ్రువీకరణ పత్రాలు ఆలస్యం పేరుతో సాక్షులు సక్రమంగా చెప్పలేదనీ, దళితుల సాక్ష్యం చెల్లదని కుంటి సాకులు చెప్పి అగ్రవర్ణాల పెత్తందారులకే సహాయపడతారే తప్పా, దళితులకు ఈసమంతైన ఉపయోగపడరన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సారథ్యంలో నాటి రాజ్యాంగ రచనా సంఘం, రాజ్యాంగంలో రిజర్వేషన్ల పాత్రను గుర్తించి ఆమోదించిందని ఆ రిజర్వేషన్లు లేకపోతే నేటి భారత సమాజం ఇలా ఉండేది కాదన్నారు. నాడు అంటరానితనం, అస్పృశ్యత కనీసం మనుషులుగా కూడా గుర్తింపు లేని ప్రజల స్థితి గతులను చూసి సంఘసంస్కర్తలు, అంబేద్కర్ లాంటి మహనీయులు ఎన్నో పోరాటాలు, త్యాగాలు చేశారని చెప్పారు. నాటి పరిస్థితుల నుండి బయటపడటానికి అన్ని విధాల దళిత బడుగు బలహీన వర్గాల ప్రజలకు హక్కులు, రిజర్వేషన్లు కల్పించారని ఆయన తెలిపారు.ఆర్థిక, రాజకీయ, సాంఘిక అంశాలను, హక్కులను అట్టడుగు వర్గాలకు బోధించుట ద్వారా హక్కులను కాపాడుకునే చైతన్యం కల్పించుట, పోరాటాలకు నాయకత్వం వహించగలిగే సామర్థ్యం పెంచుట ద్వారానే ఈ సమాజంలో మెరుగైన ఫలితాలు సాధించడానికి, సామాజిక స్పృహను పొందటానికి అవకాశం ఉంటుందని తెలిపారు.

డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి ప్రత్యేకం





కలెక్టరేట్‌లో నేడు 'నవోదయం'

ప్రజాశక్తి-నరసరావుపేట

పల్నాడు జిల్లాలో ఎస్సీ,ఎస్టీల విద్య,ఉపాధి, సాధికారత , అభ్యున్నతి కోసం ప్రతి నెల 14 న నిర్వహించే నవోదయం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కూడా నిర్వహించనున్నారు. కలెక్టర్ కార్యాలయంలోని బిఆర్ అంబేద్కర్ స్పందన హాల్‌లో ఈ కార్యక్రమం నిర్వహించనున్నట్లు నవోదయం కార్యక్రమ కో-ఆర్డినేటర్ సంజీవరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉపాధి అవకాశాలు కోసం దరఖాస్తులు చేసుకునే అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

అర్హులందరికీ ఇళ్ల స్థలాలు : ఎంపిడిఒ

ప్రజాశక్తి- విజయపురిసౌత్

అర్హులందరికీ నివేశనా స్థలాలు అందించేందుకు అధికారులు కృషి చేయాలని మాచర్ల ఎంపిడిఒ కోటేశ్వరరావు, హౌసింగ్ డిఈ బాలాజీ నాయక్ అన్నారు. మండలంలోని గన్నవరం, కంభంపాడు 1,2రాయవరం, కొత్తపల్లి, తాళ్లపల్లి, పసువేముల, కొత్తూరు, లచమ్మబావి గ్రామాల్లో సచివాలయం, పంచాయతి కార్యదర్శులు, సచివాలయం సిబ్బంది, హౌసింగ్ సిబ్బంది, వాలంటీర్లతో అవగాహన సదస్సు నిర్వహించారు. పేదలందరికి జగనన్న కాలనీల్లో నూత నంగా మంజూరైన సొంత స్థలలో ఇళ్ల నిర్మాణం విషయమై ఈ సమావేశం నిర్వహించారు.

మాజీ ఎమ్మెల్యే యరపతినేని పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి-పిడుగురాళ్ళ

పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురజాల మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు పుట్టినరోజు వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. టిడిపి పట్టణ అధ్యక్షులు జి.శ్రీనివాసరావు ఆధ్వ ర్యంలో భారీ కేక్‌ను కట్ చేశారు.అలాగే, పట్టణంలోని పలు ప్రాంతాల్లో యరపతినేని పుట్టినరోజు సందర్భంగా కేక్ కటింగ్ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం పలు సేవా కార్యక్రమాలు, ఆలయాల్లో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

భూసార పరీక్షలతో రైతులకు మేలు

ప్రజాశక్తి-ఈపూరు

రైతులు భూసార పరీక్షలు చేయించుకోవడం ద్వారా పంటల సాగుపై అవగాహన కలుగుతుందని మండల వ్యవసాయ శాఖాధికారి ఆర్.రామారావు అన్నారు. కొండముట్ల రైతు భరోసా కేంద్రంలో గురువారం ఈ పూరు, శావల్యాపురం మండలాల వ్యవసాయ సిబ్బందికి భూ సార పరీక్షలు-నిర్వహణపై శిక్షణ కార్యక్రమం నిర్వహిం చారు.

సిఎం చిత్రపటానికి బిసి సంక్షేమ సంఘం పాలాభిషేకం

ప్రజాశక్తి-రొంపిచర్ల : స్థానిక చెరువుకట్ట సెంటర్‌లో బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గురువారం ముఖ్యమంత్రి జగన్ చిత్రపటానికి పాలాభిషేకం కార్యక్రమం జరిగింది. బిసి కులగణన ను అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపిన సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. బిసి సంక్షేమ సంఘం నియోజకవర్గ ఉపాధ్యక్షుడు సరికొండ తిమ్మరాజు, మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ జి.సుబ్బారెడ్డి మాట్లాడారు.

ఎరువులు అలా వాడితో భూమి చౌడే..!

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

సత్తెనపల్లి మండలం పాకాలపాడులో మట్టి నమూనాల సేకరణ పై అవగాహన కల్పిస్తున్న చిత్రం

రసాయనిక ఎరువులను విచక్షణాం హితంగా వాడితే పొలాలు చౌడు భూముల ంగా మారుతాయని వ్యవసాయాధికారులు చెప్పారు. నేల ఆరోగ్య పరిరక్షణ, మట్టి నమూనాల సేకరణపై మండలంలోని పాకాలపాడు రైతు భరోసా కేంద్రంలో గ్రామ వ్యవసాయ, ఉద్యాన శాఖ సహాయకులకు గురువారం శిక్షణిచ్చారు. నర్సరావుపేట ఎడిఎ డిఅర్‌సి బి.శివకుమారి మాట్లాడుతూ భూసార పరీక్షలు చేయించుకుని దాని ఆధారంగా ఎరువులు వాడితే పెట్టుబడి గణనీయంగా తగ్గుతుందని చెప్పారు. సూక్ష్మ పోషకాలు లోపాలను సవరించుకొని దిగుబడులు పెంచుకోవాలని సూచించారు. నేలలో సేంద్రియ, కర్బన పదార్థాలు చాలా తక్కువగా ఉన్నాయని, పశువుల ఎరువు, గొర్రెల మేకల మంద కట్టడం, పచ్చి రొట్ట పైర్ల వినియోగం ద్వారా దీన్ని అధిగమించొచ్చని అన్నారు. సత్తెనపల్లి ఇన్‌ఛార్జి ఎడిఎ ఎస్.శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ సమస్యాత్మక నేలలు బాగు చేయటం, జిప్సం వాడే విధానం గురించి వివరించారు. అనంతరం క్షేత్ర స్థాయిలో మట్టి నమూనాల తీసే విధానంపై అవగాహన కల్పించారు.

ప్రజాశక్తి-పెదకూరపాడు

గ్రామ వ్యవసాయ,ఉద్యాన సహాయకులకు నేల ఆరోగ్య పరిరక్షణ, మట్టి నమూనాల సేకరణపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.రైతు భరోసా కేంద్రం-పెద కూరపాడు 3 లో నిర్వహించిన ఈ కార్య క్రమంలో ఎఒ శాంతి మాట్లాడుతూ భూసార పరీక్షల ద్వారా సమస్యాత్మక భూములను గుర్తించి రసాయనిక, సరైన సాగు పద్ధతులు అవలంబించడం ద్వారా మంచి దిగుబడులు సాధించవచ్చని వివరించారు. అనంతరం మట్టి నమూనాను సేకరించే విధానంపై వారికి అవగాహన కల్పించారు.

సాగునీరు అడిగితే రైతులపై కేసులు పెడతారా?

టిడిపి పల్నాడు జిల్లా అధ్యక్షులు జివి ఆంజనేయులు

ప్రజాశక్తి-నరసరావుపేట

ఎండుతున్న పంటలను కాపాడుకునేందుకు సాగునీరు అడిగిన రైతులపై ప్రభుత్వం అక్రమంగా కేసులు బనాయించడం అప్రజాస్వామికమని పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే జీ.వి. ఆంజనేయులు అన్నారు. నాగార్జునసాగర్ కుడి కాలువకు నీటి సరఫరా నిలిపి వేయడంతో పంటలు ఎండుతున్నాయని, టిడిపి నేత కోడెల శివరాం ఆధ్వర్యంలో రైతులు నకరికల్లు అడ్డ రోడ్డు వద్ద బైఠాయించి ఆందోళన చేపట్టినందుకు ప్రభుత్వం స్పందించాల్సిందిపోయి, రైతులపై అక్రమ కేసులు పెట్టడం అత్యంత హేయమైన చర్య అని అన్నారు. టిడిపి నాయకులపై, 51 మంది రైతులపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేసి, సాగునీరు విడుదల చేసి పంటలు కాపాడాలని డిమాండ్ చేశారు.

సాగునీటి కోసం టిడిపి ఆందోళన

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

జలవనరుల శాఖ కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తున్న టిడిపి నేతలు

సాగునీరు విడుదల చేసి పంటలను కాపాడాలని కోరుతూ సత్తెనపల్లి జలవనరుల శాఖ కార్యాలయం ఎదుట టిడిపి ఆధ్వర్యంలో గురువారం ఆందోళన చేపట్టారు. నిటి సరఫరా నిలిపివేతతో మిర్చి, మాగాణి, మొక్కజొన్న పంటలు ఎండుముఖం పట్టాయని అన్నారు. అనం తరం అధికారులకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో టిడిపి జిల్లా నాయకులు ఎ.సాం బయ్య, మండల అధ్యక్షులు ఎ.అమరేశ్వరరావు, నాయకులు ఎం.రామచంద్రరావు, కె.శ్రీనివాసరావు, ఆర్.నానయ్య, ఎం.సాంబశివరావు, డి.రామారావు, వై.వెంకటేశ్వరరావు, వి.అజయ్‌కుమార్ పాల్గొన్నారు.

3వ విడత పోషకాహారం కిట్లు పంపిణి

ప్రజాశక్తి-నరసరావుపేట

పోషకాహార కిట్లను పంపిణీ చేస్తున్న జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి

టి.బి. బాధితులకు దాతల సహాయంతో ఏర్పాటు చేసిన పోషకాహార కిట్లను (పల్నాడు జిల్లా నిక్షయ మిత్ర ఫుట్ బాస్కెట్) మూడవ దశ పంపిణి కార్యక్రమం స్థానిక పల్నాడు రోడ్డులోని ఏరియా హాస్పిటల్‌లో గురువారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి జి.శోభారాణి, జిల్లా ఎయిడ్స్,లెప్రసి, టిబి అధికారి కె.పద్మావతి, జిల్లా ఇమ్యూనిటీ అధికారి డాక్టర్ గీతాంజలి పంపిణీ చేశారు. శోభారాణి మాట్లాడుతూ పల్నాడు జిల్లాలో 3వ విడతలో 600 మందికి పోషకాహార కిట్లను పంపిణీ చేశామన్నారు. ప్రధాన మంత్రి టిబి ముక్తా భారత్ అభియాన్ యాప్ లో నిక్షయ మిత్ర డోనార్స్‌ను లింక్ చేసి, టిబి పేషెం ట్స్ నిక్షయ ఐడి ఆధారంగా లబ్ధిదారులను ఎంపిక ఫుడ్ బాస్కెట్స్ మ్యాపింగ్ చేస్తున్నట్లు చెప్పారు. జిల్లా టిబి అధికారి మాట్లాడుతూ వరుసగా పదిహేను రోజులపాటు దగ్గు, జలుబు, కళ్లె, రక్తం పడటం గమనించినట్లయితే తక్షణమే దగ్గరలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లి టి.బి పరీక్ష చేయించుకోవాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఈ పరీక్షల కు సంబంధించిన కిట్లు, మందులు అందుబాటులో ఉన్నాయన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం కోఆర్డినేటర్ రాజా రమేష్, ఎస్.టి.ఎల్.ఎస్ సాంబశివ రావు, టి.బి.హెచ్.వి ఎస్.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

పదో తరగతి పరీక్ష కేంద్రాల్లో పరిశీలన

ప్రజాశక్తి-పిడుగురాళ్ళ

పట్టణంలోని జిల్లా పరిషత్ ఎ, బి పదవ తరగతి పరీక్ష కేంద్రాలను గురువారం పల్నాడు జిల్లా పరిశలకులు చంద్రకళ పరిశీలించారు.పరీక్ష కేంద్రాలలో విద్యార్థులకు ఏర్పాటు చేసిన మౌలిక సదుపాయాలు,ఇతర ఏర్పాట్లును చూసి సంతృప్తి వ్యక్తం చేశారు.అలాగే రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న జగనన్న విద్యా కానుక సామాగ్రి కొరకు మండల స్థాయిలో స్టోర్ పాయింట్‌ను పరిశీలించారు. తదుపరి పట్టణంలోని కెజిబివి సందర్శంచి పదవ తరగతి విద్యా ర్థులకు పరీక్షల గురించి సలహాలు అందించారు.ఆమె వెంట ఎఎంఒ శ్రీనివాసరావు, మండల విద్యాశాఖాధికారి రాజు, సిఆర్‌పిలు,ఏయస్ఓ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

భోజనం నాణ్యతలో రాజీపడొద్దు : వైవి ఆంజనేయులు

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

ఎన్టీఆర్ భవన్ వద్ద అన్నార్తులతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే వైవి ఆంజనేయులు

అన్నా క్యాంటీన్ భోజనం నాణ్యతలో రాజీపడొద్దని, భోజనానికి వచ్చే వారిపట్ల మృదువుగా వ్యవహరించాలని మాజీ ఎమ్మెల్యే వైవి ఆంజనేయులు సూచించారు. ఆయన ఆధ్వర్యంలో ఎన్టీఆర్ భవన్ వద్ద ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ 188 రోజులుగా కొనసాగుతోంది. క్యాంటీన్‌ను గురువారం సందర్శించిన వైవి ఆంజనేయులు నిర్వహణ తీరును పరిశీలించారు. భోజనానికి వచ్చిన వారికి ఆయనే వడ్డించారు. అందరితో మాట్లాడి సరిపడినంత పెడుతున్నారా? అని అడిగారు. నిర్వహణలో పాలుపంచుకుంటున్న కార్యకర్తలను అభినందించారు.

చౌక్‌బాల్ అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి-చిలకలూరిపేట

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చౌక్ బాల్ ఛైర్మన్‌గా మోడరన్ విద్యా సంస్థల అధినేత చేబ్రోలు మహేష్‌ను నియమించారు. ,రాష్ట్ర కార్యదర్శి సుధాకర్ రావు చేతులను మీదుగా ఈ నియామక పత్రాన్ని గురువారం ఆయన అందుకున్నారు. స్థానిక మోడ్రన్ కార్యా లయంలో గురువారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో చౌక్‌బాల్ క్రీడకు తన వంతు కృషి చేస్తానని చెప్పారు. ఈ నెల 24వ తేదీన గ్రీన్ వ్యాల్యూ హై స్కూల్‌లో జూనియర్ , సబ్ జూనియర్ల విభాగపు బాల బాలికల రాష్ట్ర జట్లను ఎంపిక చేయనున్నట్లు చెప్పారు. ఎంపికలకు వచ్చే వారు వారి డేట్ అఫ్ బర్త్ సర్టిఫికెట్ తో పాటు రెండు పాస్ ఫోటోలు తో నేరుగా హాజరు కావచ్చని అన్నారు.

నేడు అంబేద్కర్ విగ్రహావిష్కరణ

ప్రజాశక్తి- పిడుగురాళ్ల

స్థానిక ఐలాండ్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని శుక్రవారం ఆవిష్కరించనున్నట్లు స్థానిక ఎస్సీ నాయకులు కాలే మాణిక్యరావు చెప్పారు. స్థానికంగా గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించనున్నట్లు చెప్పారు.

ఏరియా వైద్యశాలకు స్ట్రెచర్లు అందజేత

ప్రజాశక్తి-సత్తెనపల్లిటౌన్

స్ట్రెచర్లను అందిస్తున్న దాత వెంకట్రావు. పక్కన అభివృద్ధి కమిటి

దాత చెరుకూరి వెంకట్రావు స్థానిక ఏరియా వైద్యశాలకు రూ.20 వేల విలు వైన స్ట్రెచర్లను అభివృద్ధి కమిటీ డైరెక్టర్ కొత్త రామకృష్ణ ద్వారా గురువారం అంద జేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి ప్రధాన వైద్యులు వెంకట్రావు మాట్లాడుతూ రామకృష్ణ ఆసుపత్రికి అందిస్తున్న సహాయ సహకారాలను కొని యాడారు. రామకృష్ణ మాట్లాడుతూ ఆసుపత్రి అవసరాలను గుర్తించి అడిగిన వెంటనే స్పందించి సహాయం అందించిన వెంకట్రావుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

జానపాడు హైస్కూల్‌లో మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

చింతలపూడి ఛారిటబుల్ ట్రస్ట్, పల్నాడు హాస్పిటల్స్ ఆధ్వ ర్యంలో మండలంలోని జానపాడు హైస్కూ ల్‌లో పదో తరగతి విద్యా ర్థులకు గురువారం ఉచితంగా మజ్జిగ ప్యాకె ట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో విద్యా కమిటీ చైర్మన్ మక్కెన వెంకయ్య, తాళ్ల పోగు జ్యోతివెంకటేశ్వర్లు, జానపాడు సెక్రటరీ స్వామి నాయక్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కోట సాయికుమాం పాల్గొన్నారు.

గేయాలు ఆలపిస్తున్న కళాకారులు

సఫ్దర్ హష్మి జయంతి సందర్భంగా

పేదల పేటల్లో ఆటాపాట

- ప్రజానాట్య మండలి ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు
- దేశభక్తి, అభ్యుదయ గీతాలు, ప్రదర్శనలతో అలరించిన కళాకారులు

ప్రజాశక్తి-తాడేపల్లి

పేదల పేటల్లో ప్రజానాట్య మండలి కళాకారులు తమ ఆటపాటతో అలరించారు. సఫ్దర్ హష్మి 69వ జయంతి సందర్భంగా తాడేపల్లి పట్టణంలోని వడ్డెర కాలనీ రామాలయం ఎదురుగా గల పైబజార్‌లో గురువారం నిర్వహించిన ఆట-పాట కార్యక్రమంలో పాటలు, కళా రూపాల ప్రదర్శన ద్వారా ప్రస్తుత పాలకుల ప్రజావ్యతిరేక విధానాలను, దేశాన్ని కార్పొరేట్లకు తెగనమ్ముతున్న తీరును కళ్లకుకట్టారు. దేశభక్తి, అభ్యుదయాన్ని ప్రబోధిస్తూ స్వాతంత్ర్య సమరయోధుల, విప్లవ వీరుల గాథలను ఆలపించారు.

ఈ సందర్భంగా ప్రజాశక్తి బుక్‌హౌస్ ఎడిటర్ ఎస్.వెంకట్రావు మాట్లాడుతూ వీధినాటికను ప్రజల ఆయుధంగా మలిచిన సఫ్దర్ హష్మి ప్రజల్లో నేటికీ జీవించి ఉన్నారని అన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై, ఫ్యాక్టరీల్లో కార్మికులను యాజమాన్యం ఎలా దోపిడీ చేస్తుందనే అంశాలపై ఢిల్లీ నడిబొడ్డులో 'అల్లాబోలో' నాటికను ప్రదర్శిస్తుండగా సఫ్దర్ హష్మీని అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం నడిరోడ్డు మీద హత్య చేయించిందని గుర్తు చేశారు. మూడు రోజుల అనంతరం అదే ప్రాంతంలో హష్మి భార్య మలైశ్రీ హష్మి అదే నాటికను వేలాది మంది సమక్షంలో ప్రదర్శించి ప్రజా స్ఫూర్తిని కొనసాగించారని చెప్పారు. కళారూపాల ద్వారా ప్రజలు చైతన్యవంతమై తిరుగుబాటు చేస్తారనే భయం పాలకవర్గాలకు మింగుడుపడని అంశంగా మారి హష్మిని పొట్టన పెట్టుకున్నారన్నారు. ప్రస్తుతం దేశంలో బిజెపి పాలనలో పెట్రోల్, గ్యాస్, నిత్యావసర సరుకుల ధరలు పెంచారని, ప్రజలు కొనుగోలు చేయలేని విధంగా నడ్డివిరుస్తున్న బిజెపి ప్రభుత్వాన్ని ప్రజలు నిలదీయాలని అన్నారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు అని చెప్పి ఉన్న ఉద్యోగాలు ఊడబీకుతున్నారని మండిపడ్డారు. రోజువారీ కూలీ పని చేసుకునే వారికి జీవనం దుర్భరంగా మారిందన్నారు. ప్రజల చైతన్యంతోనే సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. సంఘ వ్యతిరేక శక్తులు, ఫాసిస్టు శక్తుల నుంచి దేశాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ప్రతిఒక్కరిపై ఉందని తెలిపారు. సమాజాన్ని, ప్రజలను సీరియల్స్ తప్పుదోవ పట్టిస్తున్నాయని చెప్పారు. తొలుత హష్మి చిత్రపటానికి వెంకట్రావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రజా నాట్య మండలి రాష్ట్ర కార్యదర్శి ఎస్.అనిల్ కుమార్, ఉపాధ్యక్షులు గాదె సుబ్బారెడ్డి, సహాయ కార్యదర్శి ఎస్కె ఖాశీం, రాష్ట్ర కమిటీ సభ్యులు కవి, అప్పన్న, జివి రంగారెడ్డి, ఆర్‌వి రాఘవయ్య, ప్రసాద్, కె.కరుణాకరరావు, వి.రాజేష్, ఎస్కె హనీఫ్ పాల్గొన్నారు.

హష్మి చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పిస్తున్న ఎస్.వెంకట్రావు తదితరులు

అవసాన దశలో ప్రజాస్వామ్యం

- కాపాడుకోవడానికి వామపక్షాలన్నీ ఐక్యంగా పోరాడాలి
- తుమ్మలపాలెం అమరవీరుల స్మారక సభలో నాయకులు
- స్థూపాల వద్ద పార్టీలు, ప్రజా సంఘాల ఘన నివాళులు

స్తూపాల వద్ద నివాళులర్పిస్తున్న వామపక్ష పార్టీలు, ప్రజా సంఘాల నాయకులు, శ్రేణులు

సభలో మాట్లాడుతున్న వై.రాధాకృష్ణ, ఎ.మారుతివరప్రసాద్, జాస్తి కిషోర్‌బాబు, ఎం.లక్ష్మి

ప్రజాశక్తి - చిలకలూరిపేట/యడ్లపాడు

అవసాన దశలో ఉన్న ప్రజాస్వామ్య పరిరక్షణకు వామపక్ష పార్టీలన్నీ ఐక్యంగా పోరాడాలని, భూమికోసం, భుక్తికోసం, పీడిత ప్రజల విముక్తి కోసం పోరాడి ప్రాణాలర్పించిన అమరులను స్ఫూర్తిగా తీసుకోవాలని వామపక్ష పార్టీల నాయకులు పిలుపునిచ్చారు. ప్రత్తిపాడు మండలం తమ్ములపాలెంలోని అమర్‌నగర్‌లో అమరవీరుల స్మారక సభ గురువారం నిర్వహించారు. వివిధ పోరాటాల్లో తమ ప్రాణాలను అర్పించిన 28 మంది స్తూపాల వద్ద సిపిఎం, సిపిఐ, సిపిఐ (ఎంఎల్), సిపిఐ (ఎంఎల్) న్యూడెమొక్రసీల తదితర వామపక్ష పార్టీలతోపాటు ప్రజా సంఘాల నాయకులు, శ్రేణులు హాజరై నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎర్రజెండాను సిపిఎం సీనియర్ నాయకులు ఎన్.కాళిదాసు ఆవిష్కరించగా, అనంతరం నిర్వహించిన సభకు వేలూరు సర్పంచ్ బొంత తిరుతయ్య అధ్యక్షత వహించారు. సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వై.రాధాకృష్ణ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చాక ప్రజల్ని ఇబ్బంది పెట్టే అనేక చట్టాలను ఇష్టానుసారం తెస్తున్నారని, ఇందుకు దేశభక్తి ముసుగు తొడుగుతున్నారని అన్నారు. అటువంటి ప్రభుత్వానికి రాష్ట్రంలోని టిడిపి, వైసిపి కుంటిసాకులతో అంటకాగుతున్నాయని విమర్శించారు. ప్రతిపక్షాలపై ఎక్కుపెట్టబడుతున్న సిపిఐ, ఇడి సంస్థలు అదానీ వ్యవహారంలో నిద్రపోతున్నాయని దుయ్యబట్టారు. ప్రత్యేక హోదా, విభజన హామీలను కేంద్రం విస్మరించిందని, పైగా విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని ప్రైవేటీకరించేందుకు పూనుకుందని అన్నారు. ప్రజలపై కేంద్ర ప్రభుత్వం తీవ్ర భారాలను మోపుతోందని, ప్రభుత్వ రంగ సంస్థలను అమ్ముతోందని, వ్యవసాయాన్నీ కార్పొరేట్ల పరం చేయడానికి కుట్రలు పన్నుతోందని విమర్శించారు. ఈ నేపథ్యంలో కేరళలోని వామపక్ష ప్రభుత్వం ప్రజలకు ప్రత్యామ్నాయ పాలనను అందిస్తోందని అన్నారు. వరికి కేంద్రం రూ.1950 మద్దతు ధర ప్రకటించగా కేరళ మరో రూ.800 కలిపి రూ.2750 ఇస్తోందని తెలిపారు.

సిపిఐ పల్నాడు జిల్లా కార్యదర్శి ఎ.మారుతివరప్రసాద్ మాట్లాడుతూ మరణిస్తామని తెలిసీ పోరాట బాటలో నడిచిన త్యాగధనులను నేటితరం ఆదర్శంగా తీసుకోవాలన్నారు. వామపక్షాలను ఎంతగా అణగదొక్కుతున్నా దాన్ని తట్టుకుని నిలబడుతున్నాయని, బెంగాల్, పంజాబ్, బీహార్, త్రిపుర, ఢిల్లీ, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్ ప్రాంతాల్లో పోరాటపటిమ స్ఫూర్తిదాయకమని చెప్పారు. పెట్రేగిపోతున్న మతోన్మాదంపై నిర్విరామ పోరాటాలు చేయాలని అన్నారు.

సిపిఐ (ఎంఎల్) రాష్ట్ర నాయకులు జాస్తి కిషోర్‌బాబు మాట్లాడుతూ నల్లధనాన్ని తెచ్చి ఒక్కొక్కరి ఖాతాలో రూ.15 లక్షల జమ చేస్తానన్న మోడీ ఇప్పుడు ఒక్కొక్కరి తలపై రూ.1.9 లక్షల అప్పును మోపారని ఎద్దేవ చేశారు. రాష్ట్రంలో టిడిపి పాలనలో చంద్రబాబు రూ.50 వేల కోట్ల అప్పు చేస్తే ఇప్పుడు సిఎం జగన్‌మోహన్‌రెడ్డి రూ.1.60 కోట్లకు పెంచారని తెలిపారు. కర్ణాటకలో నందిని పాలకు బదులు అమూల్ పాలను విక్రయించాలంటూ కేంద్రం చేస్తున్న ఒత్తిడి దేశంలో బహుళత్వానికి విఘాతమన్నారు.

సిపిఐ (ఎంఎల్) న్యూడెమొక్రసి రాష్ట్ర నాయకులు ఎం.లక్ష్మి మాట్లాడుతూ దేశాన్ని దశల వారీగా అదాని, అంబానీలకు మోడీ, అమిత్‌షా అమ్మేస్తున్నారని విమర్శించారు. చివరకు అటవీ సంరక్షణ చట్టాన్ని మార్చేసి ఆదిమవాసుల భూముల్ని సైతం అంబాని, అదానికి రాసివ్వడానికి రంగం సిద్ధం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రజాపక్షాన నిలవాల్సిన న్యాయస్థానాలు, మీడియా తమ విశ్వసనీతయను కోల్పోతున్నాయని, వాకపల్లి గిరిజన మహిళల విషయంలో కోర్టు తీర్పు ఇందుకు నిదర్శనమని ఆవేదన వెలిబుచ్చారు. ఈ నేపథ్యంలో ప్రజల పక్షాన నికరంగా పోరాడే వామపక్షాలు ఐక్యమై ఉద్యమించాలని అన్నారు. కార్యక్రమాన్ని అమరవీరు స్మారక ట్రస్ట్ కన్వీనర్ చెరుకూరి సత్యనారాయణ పర్యవేక్షించగా న్యాయవాదులు ఆర్.వెంకటేశ్వరరావు, ఎం.ఉపేంద్ర, నల్లమడ రైతుసంఘం నాయకులు డాక్టర్ కొల్లా రాజమోహన్, వామపక్ష పార్టీల నాయకులు పోపూరి సుబ్బారావు, తోకల కోటేశ్వరరావు, కె.రోశయ్య, పేరుబోయిన వెంకటేశ్వర్లు, గోగడ హరిబాబు, సాతులూరి బాబు, హనుమంతరెడ్డి, ప్రతాప్‌రెడ్డి, నాగభైరు సుబ్బాయమ్మ, పేలూరి రామారావు, విజయనిర్మల పాల్గొన్నారు.

వివిఐటిలో అన్నీ మంచి శకునములే యూనిట్ సందడి

ప్రజాశక్తి-తెనాలి

వాసిరెడ్డి వెంకటాద్రి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజి కళాశాల నంబూరులో 'అన్ని మంచి శకునములే' చిత్రం బృందం గురువారం సందడి చేసింది. వచ్చేనెల 18న చిత్రం విడుదల కానున్న సందర్భంగా ప్రమోషన్ కోసం కళాశాలను సందర్శించారు. సంతోష్ శోభన్, మాళవికా నాయర్ హీరో హీరోయిన్లుగా నటించిన సినిమాకు నందినిరెడ్డి దర్శకత్వం వహిస్తున్నారు. స్వప్న సినిమాస్, మిత్రవింద మూవీస్ పతాకంపై రూపొందిన చిత్రంపై దర్శకులు మాట్లాడుతూ ఇది మంచి కుటుంబ కథా చిత్రమని, అన్ని వర్గాల ప్రేక్షకుల్లో ఆనందాన్ని నింపుతుందని చెప్పారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ వై.మల్లిఖార్జున రెడ్డి, విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

కార్డియాక్ అరెస్ట్‌పై అప్రమత్తత అవసరం

రమేష్ హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రమేష్‌బాబు

ప్రజాశక్తి-గుంటూరు

కార్డియాక్ అరెస్ట్‌పై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని రమేష్ హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్, చీఫ్ కార్డియాలజిస్ట్ డాక్టర్ పీ.రమేష్‌బాబు అన్నారు. వడ్లమూడి విజ్ఞాన్ యూనివర్సిటీలో డీన్ ప్రమోషన్స్, కొలాబరేషన్స్, ఫ్యాకల్టీ అఫైర్స్ ఆఫీస్ ఆధ్వర్యంలో 'హార్ట్ డిసీజెస్ - ఆరిజన్ అండ్ ప్రివెన్షన్' అంశంపై అధ్యాపకులు, సిబ్బందికి గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ రమేష్‌బాబు మాట్లాడుతూ ఆధునిక జీవితంలో మద్యం, ధూమపానం, ఫాస్ట్‌ఫుడ్ ఎక్కువగా తీసుకోవడం, వంశ పారంపర్యం, గ్యాస్ట్రిక్ సమస్యలు, ఒత్తిడి వంటి కారణాలతో ఎక్కువ మంది గుండె జబ్బుల బారిన పడుతున్నారని వివరించారు. మొదట్లోనే వీటిని గుర్తించి జాగ్రత్తలు తీసుకోవడం వల్ల రాబోయే ముప్పును నివారించొచ్చని చెప్పారు. కార్డియాక్ అరెస్టు సంభవించినప్పుడు మెదడుకు రక్త ప్రసరణ ఎంతో ముఖ్యమని, గోల్డెన్ సమయంలో చికిత్సను అందించడం ద్వారా వ్యక్తి ప్రాణాల్ని ఏ విధంగా కాపాడవచ్చని వివరించారు. ముందుగా గుర్తిస్తే 98 శాతం కార్డియాక్ అరెస్ట్‌లను నివారించవచ్చన్నారు. ప్రతి ఒక్కరూ బాడీ మాస్ ఇండెక్స్ లెవల్స్‌ను సరైన పద్ధతిలో ఉంచుకోవాలని సూచించారు. 5జీ అంబులెన్స్, టెలీమెడిసిన్ వంటివి త్వరగా అందుబాటులోకి రావాలన్నారు. కార్యక్రమంలో విజ్ఞాన్స్ చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, వీసీ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

సదస్సులో మాట్లాడుతున్న డాక్టర్ రమేష్‌బాబు

గేయాలు ఆలపిస్తున్న కళాకారులు

సఫ్దర్ హష్మి జయంతి సందర్భంగా

పేదల పేటల్లో ఆటాపాట

- ప్రజానాట్య మండలి ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు
- దేశభక్తి, అభ్యుదయ గీతాలు, ప్రదర్శనలతో ఆలరించిన కళాకారులు

ప్రజాశక్తి-తాడేపల్లి

పేదల పేటల్లో ప్రజానాట్య మండలి కళాకారులు తమ ఆటపాటతో అలరించారు. సఫ్దర్ హష్మి 69వ జయంతి సందర్భంగా తాడేపల్లి పట్టణంలోని వడ్డెర కాలనీ రామాలయం ఎదురుగా గల పైబజార్‌లో గురువారం నిర్వహించిన ఆట-పాట కార్యక్రమంలో పాటలు, కళా రూపాల ప్రదర్శన ద్వారా ప్రస్తుత పాలకుల ప్రజావ్యతిరేక విధానాలను, దేశాన్ని కార్పొరేట్లకు తెగనమ్ముతున్న తీరును కళ్లకుకట్టారు. దేశభక్తి, అభ్యుదయాన్ని ప్రబోధిస్తూ స్వాతంత్ర్య సమరయోధుల, విప్లవ వీరుల గాథలను ఆలపించారు.

ఈ సందర్భంగా ప్రజాశక్తి బుక్‌హౌస్ ఎడిటర్ ఎస్.వెంకట్రావు మాట్లాడుతూ వీధినాటికను ప్రజల ఆయుధంగా మలిచిన సఫ్దర్ హష్మి ప్రజల్లో నేటికీ జీవించి ఉన్నారని అన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై, ఫ్యాక్టరీల్లో కార్మికులను యాజమాన్యం ఎలా దోపిడీ చేస్తుందనే అంశాలపై ఢిల్లీ నడిబొడ్డులో 'అల్లాబోలో' నాటికను ప్రదర్శిస్తుండగా సఫ్దర్ హష్మిని అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం నడిరోడ్డు మీద హత్య చేయించిందని గుర్తు చేశారు. మూడు రోజుల అనంతరం అదే ప్రాంతంలో హష్మి భార్య మలైశ్రీ హష్మి అదే నాటికను వేలాది మంది సమక్షంలో ప్రదర్శించి ప్రజా స్ఫూర్తిని కొనసాగించారని చెప్పారు. కళారూపాల ద్వారా ప్రజలు చైతన్యవంతమై తిరుగుబాటు చేస్తారనే భయం పాలకవర్గాలకు మింగుడు పడని అంశంగా మారి హష్మిని పొట్టన

హష్మి చిత్రపటానికి పూలమాలలేసి నివాళు లర్పిస్తున్న ఎస్.వెంకట్రావు తదితరులు

పెట్టుకున్నారన్నారు. ప్రస్తుతం దేశంలో బిజెపి పాలనలో పెట్రోల్, గ్యాస్, నిత్యావసర సరుకుల ధరలు పెంచారని, ప్రజలు కొనుగోలు చేయలేని విధంగా నడ్డివిరుస్తున్న బిజెపి ప్రభుత్వాన్ని ప్రజలు నిలదీయాలని అన్నారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు అని చెప్పి ఉన్న ఉద్యోగాలు ఊడబీకుతున్నారని మండిపడ్డారు. రోజువారీ కూలీ పని చేసుకునే వారికి జీవనం దుర్భరంగా మారిందన్నారు. ప్రజల చైతన్యంతోనే సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. సంఘ వ్యతిరేక శక్తులు, ఫాసిస్టు శక్తుల నుంచి దేశాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ప్రతిఒక్కరిపై ఉందని తెలిపారు. సమాజాన్ని, ప్రజలను సీరియల్స్ తప్పుదోవ పట్టిస్తున్నాయని చెప్పారు. తొలుత హష్మి చిత్రపటానికి వెంకట్రావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రజా నాట్య మండలి రాష్ట్ర కార్యదర్శి ఎస్.అనిల్ కుమార్, ఉపాధ్యక్షులు గాదె సుబ్బారెడ్డి, సహాయ కార్యదర్శి ఎస్‌కె ఖాశీం, రాష్ట్ర కమిటీ సభ్యులు కవి, అప్పన్న, జివి రంగారెడ్డి, ఆర్‌వి రాఘవయ్య, ప్రసాద్, కె.కరుణాకరరావు, వి.రాజేష్, ఎస్‌కె హనీఫ్ పాల్గొన్నారు.

అవసాన దశలో ప్రజాస్వామ్యం

- కాపాడుకోవడానికి వామపక్షాలన్నీ ఐక్యంగా పోరాడాలి
- తుమ్మలపాలెం అమరవీరుల స్మాకర సభలో నాయకులు
- స్తూపాల వద్ద పార్టీలు, ప్రజా సంఘాల ఘన నివాళులు

స్తూపాల వద్ద నివాళులర్పిస్తున్న వామపక్ష పార్టీలు, ప్రజా సంఘాల నాయకులు, శ్రేణులు

సభలో మాట్లాడుతున్న వై.రాధాకృష్ణ, ఎ.మారుతివరప్రసాద్, జాస్తి కిషోర్‌బాబు, ఎం.లక్ష్మి

ప్రజాశక్తి - చిలకలూరిపేట/యడ్లపాడు

అవసాన దశలో ఉన్న ప్రజాస్వామ్య పరిరక్షణకు వామపక్ష పార్టీలన్నీ ఐక్యంగా పోరాడాలని, భూమికోసం, భుక్తికోసం, పీడిత ప్రజల విముక్తి కోసం పోరాడి ప్రాణాలర్పించిన అమరులను స్ఫూర్తిగా తీసుకోవాలని వామపక్ష పార్టీల నాయకులు పిలుపునిచ్చారు. ప్రత్తిపాడు మండలం తమ్ములపాలెంలోని అమర్‌నగర్‌లో అమరవీరుల స్మారక సభ గురువారం నిర్వహించారు. వివిధ పోరాటాల్లో తమ ప్రాణాలను అర్పించిన 28 మంది స్తూపాల వద్ద సిపిఎం, సిపిఐ, సిపిఐ (ఎంఎల్), సిపిఐ (ఎంఎల్) న్యూడెమొక్రసీల తదితర వామపక్ష పార్టీలతోపాటు ప్రజా సంఘాల నాయకులు, శ్రేణులు హాజరై నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎర్రజెండాను సిపిఎం సీనియర్ నాయకులు ఎన్.కాళిదాసు ఆవిష్కరించగా, అనంతరం నిర్వహించిన సభకు వేలూరు సర్పంచ్ బొంత తిరుతయ్య అధ్యక్షత వహించారు. సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వై.రాధాకృష్ణ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చాక ప్రజల్ని ఇబ్బంది పెట్టే అనేక చట్టాలను ఇష్టానుసారం తెస్తున్నారని, ఇందుకు దేశభక్తి ముసుగు తొడుగుతున్నారని అన్నారు. అటువంటి ప్రభుత్వానికి రాష్ట్రంలోని టిడిపి, వైసిపి కుంటిసాకులతో అంటకాగుతున్నాయని విమర్శించారు. ప్రతిపక్షాలపై ఎక్కుపెట్టబడుతున్న సిపిఐ, ఇడి సంస్థలు అదానీ వ్యవహారంలో నిద్రపోతున్నాయని దుయ్యబట్టారు. ప్రత్యేక హోదా, విభజన హామీలను కేంద్రం విస్మరించిందని, పైగా విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని ప్రైవేటీకరించేందుకు పూనుకుందని అన్నారు. ప్రజలపై కేంద్ర ప్రభుత్వం తీవ్ర భారాలను మోపుతోందని, ప్రభుత్వ రంగ సంస్థలను అమ్ముతోందని, వ్యవసాయాన్నీ కార్పొరేట్ల పరం చేయడానికి కుట్రలు పన్నుతోందని విమర్శించారు. ఈ నేపథ్యంలో కేరళలోని వామపక్ష ప్రభుత్వం ప్రజలకు ప్రత్యామ్నాయ పాలనను అందిస్తోందని అన్నారు. వరికి కేంద్రం రూ.1950 మద్దతు ధర ప్రకటించగా కేరళ మరో రూ.800 కలిపి రూ.2750 ఇస్తోందని తెలిపారు.

సిపిఐ పల్నాడు జిల్లా కార్యదర్శి ఎ.మారుతివరప్రసాద్ మాట్లాడుతూ మరణిస్తామని తెలిసీ పోరాట బాటలో నడిచిన త్యాగధనులను నేటితరం ఆదర్శంగా తీసుకోవాలన్నారు. వామపక్షాలను ఎంతగా అణగదొక్కుతున్నా దాన్ని తట్టుకుని నిలబడుతున్నాయని, బెంగాల్, పంజాబ్, బీహార్, త్రిపుర, ఢిల్లీ, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్ ప్రాంతాల్లో పోరాటపటిమ స్ఫూర్తిదాయకమని చెప్పారు. పెట్రేగిపోతున్న మతోన్మాదంపై నిర్విరామ పోరాటాలు చేయాలని అన్నారు.

సిపిఐ (ఎంఎల్) రాష్ట్ర నాయకులు జాస్తి కిషోర్‌బాబు మాట్లాడుతూ నల్లధనాన్ని తెచ్చి ఒక్కొక్కరి ఖాతాలో రూ.15 లక్షల జమ చేస్తానన్న మోడీ ఇప్పుడు ఒక్కొక్కరి తలపై రూ.1.9 లక్షల అప్పును మోపారని ఎద్దేవ చేశారు. రాష్ట్రంలో టిడిపి పాలనలో చంద్రబాబు రూ.50 వేల కోట్ల అప్పు చేస్తే ఇప్పుడు సిఎం జగన్‌మోహన్‌రెడ్డి రూ.1.60 కోట్లకు పెంచారని తెలిపారు. కర్ణాటకలో నందిని పాలకు బదులు అమూల్ పాలను విక్రయించాలంటూ కేంద్రం చేస్తున్న ఒత్తిడి దేశంలో బహుళత్వానికి విఘాతమన్నారు.

సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసి రాష్ట్ర నాయకులు ఎం.లక్ష్మి మాట్లాడుతూ దేశాన్ని దశల వారీగా అదాని, అంబానీలకు మోడీ, అమిత్‌షా అమ్మేస్తున్నారని విమర్శించారు. చివరకు అటవీ సంరక్షణ చట్టాన్ని మార్చేసి ఆదిమవాసుల భూముల్ని సైతం అంబాని, అదానికి రాసివ్వడానికి రంగం సిద్ధం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రజాపక్షాన నిలవాల్సిన న్యాయస్థానాలు, మీడియా తమ విశ్వసనీతయను కోల్పోతున్నాయని, వాకపల్లి గిరిజన మహిళల విషయంలో కోర్టు తీర్పు ఇందుకు నిదర్శనమని ఆవేదన వెలిబుచ్చారు. ఈ నేపథ్యంలో ప్రజల పక్షాన నికరంగా పోరాడే వామపక్షాలు ఐక్యమై ఉద్యమించాలని అన్నారు. కార్యక్రమాన్ని అమరవీరు స్మారక ట్రస్ట్ కన్వీనర్ చెరుకూరి సత్యనారాయణ పర్యవేక్షించగా న్యాయవాదులు ఆర్.వెంకటేశ్వరరావు, ఎం.ఉపేంద్ర, నల్లమడ రైతుసంఘం నాయకులు డాక్టర్ కొల్లా రాజమోహన్, వామపక్ష పార్టీల నాయకులు పోపూరి సుబ్బారావు, తోకల కోటేశ్వరరావు, కె.రోశయ్య, పేరుబోయిన వెంకటేశ్వర్లు, గోగడ హరిబాబు, సాతులూరి బాబు, హనుమంతరెడ్డి, ప్రతాప్‌రెడ్డి, నాగభైరు సుబ్బాయమ్మ, పేలూరి రామారావు, విజయనిర్మల పాల్గొన్నారు.

వివిఐటిలో అన్నీ మంచి శకునములే యూనిట్ సందడి

ప్రజాశక్తి-తెనాలి

వాసిరెడ్డి వెంకటాద్రి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజి కళాశాల నంబూరులో 'అన్ని మంచి శకునములే' చిత్రం బృందం గురువారం సందడి చేసింది. వచ్చేనెల 18న చిత్రం విడుదల కానున్న సందర్భంగా ప్రమోషన్ కోసం కళాశాలను సందర్శించారు. సంతోష్ శోభన్, మాళవికా నాయర్ హీరో హీరోయిన్లుగా నటించిన సినిమాకు నందినిరెడ్డి దర్శకత్వం వహిస్తున్నారు. స్వప్న సినిమాస్, మిత్రవింద మూవీస్ పతాకంపై రూపొందిన చిత్రంపై దర్శకులు మాట్లాడుతూ ఇది మంచి కుటుంబ కథా చిత్రమని, అన్ని వర్గాల ప్రేక్షకుల్లో ఆనందాన్ని నింపుతుందని చెప్పారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ వై.మల్లిఖార్జున రెడ్డి, విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

కార్డియాక్ అరెస్ట్‌పై అప్రమత్తత అవసరం

రమేష్ హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రమేష్‌బాబు

ప్రజాశక్తి-గుంటూరు

కార్డియాక్ అరెస్ట్‌పై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని రమేష్ హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్, చీఫ్ కార్డియాలజిస్ట్ డాక్టర్ పీ.రమేష్‌బాబు అన్నారు. వడ్లమూడి విజ్ఞాన్ యూనివర్సిటీలో డీన్ ప్రమోషన్స్, కొలాబరేషన్స్, ఫ్యాకల్టీ అఫైర్స్ ఆఫీస్ ఆధ్వర్యంలో 'హార్ట్ డిసీజెస్ - ఆరిజన్ అండ్ ప్రివెన్షన్' అంశంపై అధ్యాపకులు, సిబ్బందికి గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ రమేష్‌బాబు మాట్లాడుతూ ఆధునిక జీవితంలో మద్యం, ధూమపానం, ఫాస్ట్‌ఫుడ్ ఎక్కువగా తీసుకోవడం, వంశ పారంపర్యం, గ్యాస్ట్రిక్ సమస్యలు, ఒత్తిడి వంటి కారణాలతో ఎక్కువ మంది గుండె జబ్బుల బారిన పడుతున్నారని వివరించారు. మొదట్లోనే వీటిని గుర్తించి జాగ్రత్తలు తీసుకోవడం వల్ల రాబోయే ముప్పును నివారించొచ్చని చెప్పారు. కార్డియాక్ అరెస్టు సంభవించినప్పుడు మెదడుకు రక్త ప్రసరణ ఎంతో ముఖ్యమని, గోల్డెన్ సమయంలో చికిత్సను అందించడం ద్వారా వ్యక్తి

సదస్సులో మాట్లాడుతున్న డాక్టర్ రమేష్‌బాబు

ప్రాణాల్ని ఏ విధంగా కాపాడవచ్చని వివరించారు. ముందుగా గుర్తిస్తే 98 శాతం కార్డియాక్ అరెస్ట్‌లను నివారించవచ్చన్నారు. ప్రతి ఒక్కరూ బాడీ మాస్ ఇండెక్స్ లెవల్స్‌ను సరైన పద్ధతిలో ఉంచుకోవాలని సూచించారు. 5జీ అంబులెన్స్, టెలీమెడిసిన్ వంటివి త్వరగా అందుబాటులోకి రావాలన్నారు. కార్యక్రమంలో విజ్ఞాన్స్ చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, వీసీ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.